స్థాపితము 1926 రిజిష్టర్ నెం. ఎ- 92

గోలకొండ పత్రిక

సంపాదకుడు: ఎన్.నరోత్తమరెడ్డి, ఎం.ఏ

సంపుటి 16 సంచిక 130 * హైదరాబాద్ 18-5-1963 శనివారము * 4 పేజీలు 7 నయాపైసలు

మహారాష్ట్రలో 50 వేలకుపైగా హోంగార్డులు

బొంబాయి, మే 17

1963 జనవరి నుంచి మార్చిలోగా 50,000 మంది హోంగార్డులను చేర్చుకొని వారికి శిక్షణ ఇచ్చే కార్యక్రమాన్ని మహారాష్ట్ర పూర్తి చేసింది. ఆ రాష్ట్రములోని మొత్తము 26 జిల్లాలలోను సాంగ్లీ జిల్లా ఒక్కదానిలోనే ఇంతవరకు 4000 మంది హోంగార్డులకు శిక్షణ ఇవ్వబడింది. 1963 జూన్ 1వ తేదీన లోగా దానిలో మరో 5,000 మందికి శిక్షణ ఇవ్వబడగలదు.

12వ బహుమతి పత్రాల లాటరీ

జూన్ 1వ తేదీన 14 కేంద్రాలలో నిర్వహణ

న్యూఢిల్లీ, మే 17

1963 జూన్ 1వ తేదీన దేశములో 14 కేంద్రాలలో నిర్వహించబడే 1965 సంవత్సరపు వడ్డీలేని బహుమతి పత్రాల లాటరీలో 45 వరుసలు కలుపుతారు. భారత ప్రభుత్వము నియమించిన స్థానిక సంఘాల పర్యవేక్షణ క్రింద హైదరాబాదు కేంద్రములో వంద రూపాయల పత్రాలు, తి వరుస అయిదు రూపాయల పత్రాలు "ఏ ఇ" వరుస లాటరీ నిర్వహింపబడుతుంది.

పాతపుస్తకానికి 14వేల రూపాయలు

లండన్, మే 17

సుమారు 130 సంవత్సరాల క్రితం మొట్టమొదటి సారిగా ప్రచురించిన స్టూడెంట్ ఫీటర్ అనే పిల్లల కథలపుస్తకాన్ని యీమధ్యనే పేడెల్ బర్గ్ నగరంలో 14 వేల రూపాయలకి వేలం పాడారు. ప్రథమ ముద్రణంలో మిగిలిన ఐదు ప్రతులలో ఇది ఒకటవడంవల్ల దీని కింత ఖరీదు పెట్టారు, దీని ని ఒక జర్మన్ వ్యక్తి పాత సరుకులు నిల్వచేసే అంగిలాషతో కొన్నాడు. (గ్లోబల్)

సోడియమ్ నైట్రేట్ కలిపిన పానీయాలు త్రాగిన 10 మందిమృతి

జయపూర్, మే 17

సోడియమ్ నైట్రేట్ కలిపిన శీతల పానీయాలు త్రాగినందుకు గురియైన 10 మంది ఇటీవల ఇక్కడ ఆసుపత్రిలో మరణించారు.

చక్కెరకు బదులు సోడియమ్ నైట్రేట్ కలిపిన శీతలపానీయాలను వారు, మరో ఎనిమిదిమంది సేవించారు. 8 మంది ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు.

బోగోర్‌లో చైనా వ్యతిరేక అల్లర్లు

జకార్తా, మే 17

బోగోర్ పట్టణములో చైనాకు వ్యతిరేకంగా జరుగుతున్న కొట్లాటల సందర్భంగా జరగ తుపాకీ కాల్పులకు గురికావడం, 50 మంది అరెస్టు చేయబడటం జరిగింది. ఎనిమిది చైనా హోటళ్లు దుకాణాలు తగులపెట్టబడిన తర్వాత ఈపట్టణంలో కర్ఫ్యూ విధించబడింది.

మహిళలు విద్యావ్యాప్తికి దోహద మివ్వాలి

వివిధ వృత్తులు చేపట్టినా గృహజీవితాన్ని మరవరాదని ఉపరాష్ట్రపతి సలహా

హైదరాబాద్, మే 17

"విద్యపట్ల మహిళలు ప్రత్యేక శ్రద్ధను చూపకపోవడంవల్ల మన దేశంలో విద్యావ్యాప్తి చాలాసరకు కుంటుపడింది. స్త్రీలు ఈ రంగంలో కృషిచేసిన మనం సాధించే ప్రగతి వాస్తవంగాను, శాశ్వతంగాను ఉంటుందనడంలో సందేహంలేదు" అని ఉపరాష్ట్రపతి డాక్టర్ జాకిర్ హుసేన్ నేడు ఇక్కడ పేర్కొన్నారు.

ఆంధ్ర మహిళా సభ నూతన భవనానికి ప్రారంభోత్సవంచేస్తూ ఉపరాష్ట్రపతి, మహిళలు తమ పరిధిలో తమ పిల్లల ఆలనాపాలనాకు అనందించే హక్కునుకాదనకూడదని పిల్లలోని సృజనాత్మకశక్తిని పెంపొందింపచేయాలని వారి అభివృద్ధిపట్ల తగు శ్రద్ధను, ప్రేమను కనబరచి పిల్లలు భవిష్యత్తులో తమకాళ్ళపై తాము నిలబడునటుల తోడ్పడాలని సూచించారు. పిల్లల అభివృద్ధి తల్లుల చేతులలోనే ఉన్నదన్నారు.

"పిల్లకు శైశవ దశలోను పాఠశాలలో చేర్చే వయస్సు నడ్చేలోగాను వలసిన విద్యను గరపడం మహిళలపని; ఈ బాధ్యతను స్త్రీలు చేపట్టాలి. ఇంతటితోనే స్త్రీల బాధ్యత పూర్తిఅవుతుందనితలవరాదు. మహిళల సహాయసహకారాలు లేనిది ప్రాథమిక విద్యావ్యాప్తి జరుగదు. ఈ ఉద్యమం దాని ఆశయాన్ని సాధించుకొనజాలదు" అని డాక్టర్ జాకిర్ హుసేన్ సూచించారు.

"పసిబాలురు బాలికలహృదయాలు చాలా సున్నితమైనవి. ఎంతో సానుభూతితో చాకచక్యంతో వారి జీవితాల మలవాలి. ఇట్టి శక్తి పిల్లలకు తీర్చిదిద్దే నిపుణత అందరికిలభ్యంకాదు. దేశంలో వేలకొలది స్థాపించబడిన లేక స్థాపించబడనున్న ప్రాథమిక పాఠశాలలను బాలబాలికలు శైశవలీల చాపించకుండా చేయడం ఈపాఠశాలల్లో వారికి ఉత్సాహకరమైన వాతావరణం లభించడం ఇంటివంటి పరిస్థితుల కల్పించేయడం మహిళలపై కలదు" అని ఉపరాష్ట్రపతి అన్నారు.

మహిళలు విద్యాబోధన అనగా ఉపాధ్యాయ వృత్తితోపాటు వైద్యం నైన్సులాంటి వృత్తులలో ప్రవేశింపవచ్చును. మన దేశంలో మహిళల సేవలు అవసరమైన చాలా వృత్తులు ఉన్నాయి. ఇలే రకరకాల వృత్తులు స్త్రీలు చేపట్టినా వారు తమ ఇండ్లను మరువరాదు. మన దేశంలో 450 మిలియన్‌ల ప్రజలున్నారు. ఇంత జనాభా నివసించే గృహాలు చక్కని గృహ జీవితాన్ని ఇవ్వగలవా; సంస్కృతికి నిలయాలు కావాలి మంచి గుణగుణాలను ఉత్తమ జీవితాన్ని ఇవ్వగలుగాలి" అని ఉపరాష్ట్రపతి అన్నారు.

సాంఘిక సంక్షేమ రంగంలో శ్రీమతి దుర్గాబాయి దేశ్‌ముఖ్ కృషిని ప్రశంసించారు.



ఉపరాష్ట్రపతి డాక్టర్ జాకిర్ హుసేన్ యీనెల 17వ తేదీన హైదరాబాదుకు వచ్చినప్పుడు శేగంపేట విమానాశ్రయములో రాష్ట్రగవర్నరు జనరల్ ఎస్.ఎం. శ్రీ నగేశ్ ముఖ్యమంత్రి శ్రీఎన్. సంజీవరెడ్డి ప్రభృతులు స్వాగత మిచ్చినప్పటి దృశ్యం.

ఇది కష్టించి పని చేయాలిన తరుణం

నిజామాబాద్‌లో కాంగ్రెస్ అధ్యక్షుని ఉద్బోధ

(మా ప్రతినిధి)

నిజామాబాద్, మే 17

నిజామాబాద్‌లో కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ సంజీవయ్య రక్షణ సాంకేతిక శాఖమంత్రి శ్రీ పి. రఘురామయ్య గారలకు నేడు బ్రహ్మాండమైన స్వాగతం లభించింది. వీరు ఉభయులు పార్టీ పి. హైదరాబాద్ ఎం.పి. అనంతరెడ్డి, జి. రాజారాం, వెమ్మరాజు వెంకటరావు, వి.వి. రాజు. 200 జతల ఎద్దు పూన్చబడిన రథంపై బాజాభజంత్రీలతో ఊరేగి పబడినారు, పురవీధుల్లో 40 అర్చిలుకట్టబడినవి. గాంధీగంజ్‌లో బ్రహ్మాండమైన బహిరంగసభ జరిగినది. రోడ్డుకు ఇరువైపులా వేలాది ప్రజలు నిలబడి కాంగ్రెస్ అధ్యక్షుని ఊరేగింపు తిలకించారు. హైదరాబాద్ గాంధీగంజ్‌లో జరిగిన బహిరంగసభకు అధ్యక్షతవహించారు. పట్టణఆహ్వాన సంఘ అధ్యక్షులు శ్రీఅనంతరెడ్డి శ్రీ సంజీవయ్య రఘురామయ్యలనభికులకుపరిచయంచేశారు

శ్రీ రఘురామయ్య తమ ప్రసంగంలో దేశభాగ్యంకొరకు శక్తిని హెచ్చి చాలని కష్టించి అంతా పనిచేయాలని చైనా మనకు బలమైన శత్రువని ఈ శత్రువుకు మన దేశ భూభాగం నుండి పారద్రోలేవరకు విశ్రమించరాదని కోరారు. సర్వజనులు ఏకమత్యంతో తమ స్వాతంత్ర్యాన్ని పరిరక్షించుకోవాలన్నారు.

తర్వాత కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ దామోదరం సంజీవయ్య ప్రసంగిస్తూ నిజామాబాద్ చారిత్రాత్మకమైన స్థలమని వర్ణించారు. ఇక్కడ తమకు ఘనమైన స్వాగతం లభించినందుకు కృతజ్ఞతలు తెలుపుతూ పూర్వం హైదరాబాద్ స్టేట్ కాంగ్రెస్ ఇక్కడ సమావేశమై తన రాష్ట్రాన్ని మూడు ముక్కలుగా విభజించాలని తీర్మానించినదని తరువాత ఆంధ్ర-తెలంగాణా ప్రాంతాల పరం చేసి ఆంధ్రప్రదేశ్ నిర్మాణము జరుగుతుందని ప్రధాని నెహ్రూ ప్రకటించిన స్థలం ఇదేనని వీరు తెలిపారు.

దేశంలో ఆర్థిక అసమానత్వాలు నిర్మూలన పబడాలని ప్రజలు కాకట్టించి పనిచేసి దేశరక్షణకు దోహదకారిగా ఉత్పత్తిని పెంచాలని ఐక్యముగావ్యవహరించాలని ఉద్బోధించారు.

నగర కాంగ్రెసుకమిటీ అధ్యక్షులు టి. రమేశ్‌చంద్ కృతజ్ఞతలతో సమావేశం ముగిసింది.

లోధన్‌లోగూడా కాంగ్రెస్ అధ్యక్షునికి ఘనస్వాగతం ఇవ్వబడినది. అక్కడ జరిగినసభలో కాంగ్రెస్ అధ్యక్షులు ప్రసంగించారు.

ప్రధాని శ్రీ నెహ్రూకు శ్రీమతిబండారునాయకే లేఖ

విదేశాంగ వ్యవహారాల ప్రతినిధి

ఖండన

న్యూఢిల్లీ, మే 17

చైనాలో అధికారుల స్థాయిలో సంప్రదింపుల ప్రారంభించవలసినదిగా సిలోన్ ప్రధాని శ్రీమతి బండారునాయకే ప్రధాని నెహ్రూకు ఇటీవల లేఖ వ్రాసిందన్న వార్తను విదేశాంగ వ్యవహారాల ప్రతినిధి నేడు ఖండించారు. .....

పాకిస్తాన్‌చేవాతావరణ రాకెట్ ప్రయోగం

కరాచి, మే 17

నిన్న పాకిస్తాన్ ప్రయోగించిన వాతావరణ రాకెట్ రహబర్ 3 కొంత భాగం విజయవంతంగా ఆకాశంలోకి వెళ్ళింది. సోన్‌మియానీలో నుండి వదలబడిన ఈ రెండు కక్ష్యల రాకెట్ 80 మైళ్ళు ఎత్తు ఎగిరినది.

ఈ రాకెట్ వదల వలసినట్టు సోడియ ఆవిరిగాలిలోవదల లేదు.....

రూ 37.36 లక్షల యివచేసే సరుకులు

1963 మార్చిలో కస్టమ్సు అధికారుల స్వాధీనం

న్యూఢిల్లీ, మే 17

1963 మార్చిలోపల భారతదేశములో కస్టమ్సు అధికారులు మొత్తం దాదాపు రూ 37.36 లక్షలు విలువచేసే సరుకులు స్వాధీనంచేసుకొన్నారు. ఇందులో రూ 2.27 లక్షలు మేరకు బంగారమూ దాగుంది. గతసంవత్సరం మార్చిలోపల కస్టమ్సు అధికారులు పట్టుకొని స్వాధీనపరచుకొన్న సరుకుల విలువ రూ 16.93 లక్షలవరకు నున్నది. ఇందులో రూ 6.8, లక్షలు విలువచేసే బంగారమూ ఉన్నది.

పరిశీలనలో కోర్టు తీర్పు ఇవ్వడము జరిగింది. నిందితులకు వివిధ కాలపరిమితులవరకు వైలుశిక్షలు, జుర్మానా విధింపబడినాయి. .....

21వ తేదీన మరో 498 మంది భారత యుద్ధ ఖైదీల విడుదల

న్యూఢిల్లీ, మే 17

లఢకులో స్పాంగుర్ సరస్సువద్ద చేరిన భారత రెడ్‌క్రాస్‌వారికి చైనా మరో 160 మంది భారత యుద్ధఖైదీల అప్పగించింది. వీరిలో 19మంది వ్యాధిగ్రస్తులు గాయపడినవారు ఉన్నారు. వాతావరణం సరిగాలేనందువల్ల విమానములో వీరిని తేవడానికి వీలులేకపోయింది. ఈరాత్రి చుసుల్‌లో ఉంచారు. లఢకులో ఖైదీయులు భారత యుద్ధ ఖైదీల అప్పగించడము ఇదే ప్రథమం.

చీనాలోని ట్సుటింగ్‌పు ఉత్తర మూలగల చుసుల్‌లోనే ఈ నెల 10వ తేదీన మరో 498 మంది భారతయుద్ధ ఖైదీలను చైనీయులు విడుదల చేయగలరు. వీరిని అప్పగించిన తరువాత చైనీయులవద్ద ఇంకా మిగిలి ఉన్న భారత యుద్ధ ఖైదీలు 382మంది ఉంటారు

'అంతా ముగిసింది'

ఢిల్లీనుండి తిరిగి వచ్చిన పాక్ విదేశాంగ మంత్రి పత్రికవచనం

కరాచి, మే 17

పాకిస్థాన్ విదేశాంగమంత్రి అల్తాఫ్ గౌహర్ నిన్న రాత్రి ఢిల్లీ నుండి తిరిగి వచ్చినపిదప విలేఖరులతోమాట్లాడుతూ కాశ్మీరుపై ఇరు పాకిస్థాన్ సంప్రదింపుల విషయమై "అంతాముగిసింది" అన్నారు.

కాశ్మీరు సమస్యపై తాము మీ ఒక పరిష్కారానికి రాలేక పోయామని అల్తాఫ్ గౌహర్ అన్నాడు.

ఢిల్లీ చర్చల్లో మూలోపడం మన్యవర్తిత్వం కిరిపే ప్రతిపాదనపరిశీలనకు తావులేదని కూడా గౌహర్ అన్నాడు.

టిబెట్-ఇండియా సరిహద్దులలో చైనా బలాల కేంద్రీకరణ

న్యూఢిల్లీ, మే 17

టిబెట్‌లో భారత సరిహద్దుల వెంట చైనా భారీగా సైన్యాన్ని కేంద్రీకరిస్తున్నది.

నేపాలోని సియాంగ్ సరిహద్దు డివిజన్ సరిహద్దులలో గూడా చైనా తన బలాల మోహరిస్తున్నట్టు నిర్ధారణయినదని విదేశ వ్యవహారాల మంత్రాంగ ప్రతినిధి ఒకరు నేడు గ్రహించారు.

లఢక్‌లోని నిస్సైన్యీకరణ ప్రాంతంలోగూడా చైనాసైనికులు కొంత మంది కాన్పిస్తున్నారని ఈప్రాంతంలో సైనిక బలాలాన్నిపెంచడంపై భారత ప్రభుత్వం ఈమధ్య చైనారు ఆక్షేపణ తెలిపిందని ఈమధ్య సూచించాడు.

పిడుగుపాటుకు జోగిపేటలో ఒకని మృతి

ముగ్గురికి గాయాలు

జోగిపేట, మే 17

జోగిపేటలో నిన్న ఉరుము బుడెంపులతో వర్షం కురిసి బోస్టాంపు వర్షకల వేపచెట్టుమీద పడుగుపడడంతో అప్పాపూర్ కుదెందిన షణ్ముఖాచారి అనునాతను మరణించాడు. జాతీయ జాఫర్ అను ఈ హోటల్ పని వారలు చుదువా అన్నుగారేసే పద్రయ్యకు గాయాలుతగిలి ప్రస్తుతం అస్పత్రిలో చికిత్స పొందుతున్నారు, యీ వర్షం పూర్తి అంతా తాండూరులో కలదు. పొన్నపేటలోగూడా భారీ వర్షం కురిసింది.

రెండుభవనాలు కూలి ఆరుగురి మృతి

హైదరాబాద్, మే 17

వందపడ్డనాటి రెండు పాత భవనాలు శిథిలావస్థలో పడటంతో ఆరుగురు చనిపోయారు. 27 గురు గాయపడినారు. చనిపోయినవారిలో ముగ్గురుపిల్లలు కలరు. 9 మంది స్త్రీలు 12 మంది పిల్లలకు గాయాలు తగిలినవి.

ఈ సంఘటన స్థలాలకు 5 లారీ మంది పోలీసులు పంపబడినారు.

రెండుభవనాలు కూలి ఆరుగురి మృతి

హైదరాబాద్, మే 17

వందపడ్డనాటి రెండు పాత భవనాలు శిథిలావస్థలో పడటంతో ఆరుగురు చనిపోయారు. 27 గురు గాయపడినారు. చనిపోయినవారిలో ముగ్గురుపిల్లలు కలరు. 9 మంది స్త్రీలు 12 మంది పిల్లలకు గాయాలు తగిలినవి.

ఈ సంఘటన స్థలాలకు 5 లారీ మంది పోలీసులు పంపబడినారు.

కామారెడ్డిలో సంజీవయ్యకు అఖండ స్వాగతం

(గోలకొండ పత్రిక విశేషము)

కామారెడ్డి, మే 17

"చైనా దురాక్రమణ ప్రతిఘటనకు స్త్రీలు, పురుషులు సడుంబిగించాలి. అవసరమైతే స్త్రీ లోకంకూడా కదనరంగంలో కత్తి పట్టుకొని, శత్రువును తునాతునకలు చెయ్యాలి. దేశరక్షణ నిమిత్తం పాకిస్థాన్‌తో, విచ్ఛగాశ్యేసి ఆలాలగోపాలం శక్తి కొలది సహాయం చేయాలి." అని కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ దామోదరం సంజీవయ్య ఉద్బోధించారు.

బీబీపేటయం శ్రీ సంజీవయ్య కామారెడ్డికి విచ్చేశారు. ఇక్కడ ఆయనకు అఖండస్వాగత సభ యబడినది. స్వాగతగీతాలు సమర్పించబడ్డాయి.

శ్రీ సంజీవయ్య గౌరవార్థం బ్రహ్మాండమైన బహిరంగసభ ఏర్పాటు చేయబడినది.

జిల్లా కాంగ్రెసుకమిటీ అధ్యక్షులు శ్రీ గంగన్న, శాసనసభ్యుడు శ్రీ వెంకట్రామారెడ్డి, తాలూకా కాంగ్రెసు సంఘ కార్యదర్శి నారాయణ రెడ్డి, పంచాయతి సమితి అధ్యక్షులు శ్రీ రాజిరెడ్డి, పురపాలకసంఘంతరపున శ్రీ గంగాగౌడ్ సంజీవయ్యకు స్వాగతపత్రాలు సమర్పించారు.

కేంద్రరక్షణ పరికరాల ఉత్పత్తి శాఖామంత్రి శ్రీ కొత్త రఘురామయ్య ఈ సభకు అధ్యక్షత వహించారు.

శ్రీ సంజీవయ్య మాట్లాడుతూ, దేశ కోసం శాంతిముసుగుకు అమూల్యమైన అరణ్యాలను ఆచరణలోపెట్టి చూపించాడనీ, వెనుకబడిన తరగతుల అభివృద్ధికై అవసరమయి కృషి చేశాడనీ, దేశరక్షణ ప్రజలపైనే ఆధారపడి ఉందని అన్నారు,

అంతర్జాతీయ రంగంలో భారతదేశానికి అగౌరవం కల్గించాలన్న దుర్దేశంతో, చైనా ఇండియాపై యుద్ధం చేసి దాని అనియాళంపై ఆధిపత్యం చెలాయించాలన్నదే చైనా ఉద్దేశ్యమనీ శ్రీ సంజీవయ్య పేర్కొన్నారు.

దేశంలోని స్వార్థపరులలో ఉన్నతి ఉద్ధృతముగా జరుగుతున్నదనీ, విదేశాలనుండి సాంకేతిక యుద్ధ సహాయము అందుతున్నదనీ, కేంద్రమంత్రి శ్రీ టి.టి. కృష్ణమాచారి తత్ప్రబంధముగా ప్రయత్నం చేస్తున్నారనీ కాంగ్రెసు అధ్యక్షులు తెలియజేశారు.

చైనా మన పై దాడిచేయడానికి మన 15 ఫర్లాంగుల ప్రయత్నిస్తున్నదన్నారు.

నేడుదేశంలోని పలు పైకోట్లప్రజలు ఒకే త్రాటిపై ఒకేవ్యక్తిగా సంఘటితమై నిల్చారనీ ఆయన అన్నారు.

కొలంబో ప్రతిపాదనలు

కొలంబో ప్రతిపాదనలను తూచా పాటించకుండా మన ఆమోదించామనీ, గానీ చైనా వాటిని ఖాతరుచేయడం లేదన్నారు.

ప్రపంచంలోని అన్నిదేశాలు ఇండియారు ఇండగానిలిచి, మన వైఖరిని బలపరుస్తున్నాయని అన్నారు.

[చివరి పేజీ చూడుడు]

బియ్యం పరిస్థితి సంతృప్తికరమే

చాలా రాష్ట్రాలలో పరిపంట దెబ్బతిన్నవాడంపై నిర్బంధాలు విధించబడవని పాటిల్ ప్రకటన

న్యూఢిల్లీ, మే 17

మన దేశములో బియ్యం పరిస్థితి బాగానే ఉన్నదని తూర్పు రాష్ట్రాల అవసరాలు పూర్తిగా తీర్చబడుతాయని కేంద్ర అవసరవ్యవసాయ మంత్రి ఎస్. కె. పాటిల్ నేడు తెలిపారు.

శ్రీ పాటిల్ ప్రతికావతినిధులతో మాట్లాడుతూ తాము యీ నెలలో యునైటెడ్ స్టేట్సు వెళ్ళిన తరువాత ఆ దేశమునుండి అదనముగా బియ్యం దిగుమతి చేసుకొనే విషయమై అక్కడి అధికారులతో చర్చిస్తామన్నారు. మన దేశములో లభించే బియ్యం దిగుమతి చేసుకునే బియ్యంతో రెండు మిలియన్ టన్నుల నిలువచేసి అవసరకాలంలో వాడుకొన వచ్చునన్నారు.

పాటిల్ ఈరాత్రి బొంబాయి వెళ్ళి అక్కడినుండి మే 20వ తేదీన యునైటెడ్ స్టేట్సు బయలు దేరుతున్నారు. యునైటెడ్ స్టేట్సునుండి సరికొత్త గోధుమను దిగుమతి తీసుకొని సాలు మిలియన్ టన్నుల నిలువ చేయవలసిస్తున్నామన్నారు.

పి. ఎల్. 480 పథకం క్రింద మన ఆర్థికపరి యునైటెడ్ స్టేట్సు నుండి పెద్దమొత్తములో ధాన్యాల దిగుమతి చేసుకొనే స్థితిలో తేమని వచ్చే రెండు సంవత్సరాలలో ఇప్పటి ఒప్పందంక్రింద 8 మిలియన్ టన్నుల గోధుమను ఇంకా దిగుమతి చేసుకోవలసి ఉన్నదన్నారు కేంద్ర అవసర వ్యవసాయమంత్రి. గోధుమను సంబంధించి నత్తవరకు మన పరిస్థితి బాగానే ఉన్నదన్నారు.

పెద్ద రాష్ట్రాలలో ఈ ఏడు వరి పంట దెబ్బతిన్నా బియ్యం వాడకంపై ఎట్టి నిర్బంధాలు విధించేతీలేదని 1962-63 లో బియ్యం మన దేశంలో 33.6 మిలియన్ టన్నులు ఉత్పత్తి కాగలదని ఆశిస్తున్నామని అన్నారు వీరు.

జొన్నలధరలు పడిపోకుండా ప్రభుత్వ ముద్దతు

న్యూఢిల్లీ, మే 17

పచ్చ జొన్నలకు మణుగుకు రూ. 8.50 చొప్పున, తెల్లజొన్నలకు మణుగుకు రూ. 9 చొప్పున భారత ప్రభుత్వము జొన్నల ధరలు పడిపోకుండా మద్దతు ఇవ్వ నిర్ణయించినది. బియ్యం, గోధుమల తర్వాత జొన్నల ధరలు పడిపోకుండా పైనపేర్కొన్న ధరలకు ప్రభుత్వము కొనగలదు. మహారాష్ట్ర, మధ్య ప్రదేశ్, ఆంధ్ర, గుజరాత్‌లలో దాదాపు 43 మిలియన్ ఎకరాలలో జొన్న పండించ బడుతుంది.

జొన్నల ధరలు పడిపోకుండా ప్రభుత్వము మద్దతు ఇవ్వ నిర్ణయించినట్లు కేంద్ర వ్యవసాయ ఆహార మంత్రి ఎస్. కె. పాటిల్ తెలిపారు.

400ల గ్రామాల బంగారం స్వాధీనం

తాడేపల్లిగూడెం, మే 17

తేలంగి గ్రామంలో కరాచారి అనే నగల రూపంలో 400 గ్రామాల మేలిమి బంగారం స్వాధీనం చేసుకొన బడింది.

... .

పిడుగు పాటుకు ఒక యువకుడు, రెండెడ్లు మృతి

తాడేపల్లిగూడెం, మే 17

పోలేకు గ్రామంలో పిడుగు పడి బండిని లోలుకున్న యువకుడు ఆ బండికి గల రెండు ఎద్దు విరిపోయినవి.

రూ1.56కోట్ల విలువ మేరకు సాధనసామగ్రులు, సాంకేతిక సహాయం

ఇండియా, రష్యాల ఒప్పందంపై సంతకాలు

న్యూఢిల్లీ, మే 17

భారత, రష్యాదేశాలమధ్య కుదిరిన ఒక ఒప్పందంపై ఈరోజు సంతకాలు జరిగాయి. భారత ప్రభుత్వము తరపున శాస్త్రీయపరిశోధన, పారిశ్రామిక వ్యవహారాల మంత్రిత్వశాఖ సంయుక్త కార్యదర్శి శ్రీ జి. కె. దస్తిరమణి, రష్యా ప్రభుత్వము తరపున భారతదేశంలోని రష్యా రాయబార కార్యాలయం ఆర్థిక వ్యవహారాల సలహాదారు శ్రీ వి. రోమనోవ్ ఈ ఒప్పందంపై సంతకాలు చేశారు.

బొంబాయిలోని భారతీయ సాంకేతిక సంస్థకు రష్యా బహుకరించిన రూ. 1.56 లక్షలు విలువచేసే సాధన సామగ్రులు ఈవేళ ఈ సంస్థకు అందచేయబడినాయి.

ఉపయోగాలు పదార్థవిజ్ఞానశాస్త్ర, ఎలక్ట్రానిక్ ఇంజినీరింగు, రేడియో ఇంజినీరింగు మొదలైన శాస్త్ర ప్రయోగశాలలలో వినియోగించ బడుతాయి. ఉభయపక్షాలు కుదుర్చుకున్న ఈ ఒప్పందము మూలముగా వివిధ భారతీయ సాంకేతిక సంస్థలలో పనిచేసే నిమిత్త 25 మంది రష్యన్ ప్రొఫెసర్లను పంపడానికి రష్యాలో ఉన్నశాస్త్రీయ సంస్థలను పరిశోధన ఉన్నత శిక్షణ నిమిత్తము 50 మంది భారతీయ ఉపాధ్యాయులను రష్యా పంపడానికి వీలు కల్పించబడింది. ఈ కార్యక్రమం చాలా మట్టుకు పూర్తి అయ్యింది.

ప్రపంచ విద్యా వైజ్ఞానిక సాంస్కృతిక సంస్థ

ఇదేకాకుండా సాంకేతిక సహాయానికి సంబంధించిన ప్రపంచ వైజ్ఞానిక సంస్థ శాఖలకు విస్తరించిన కార్యక్రమం క్రింద రష్యా ప్రభుత్వం పొందడానికి 22 మంది భారతీయ ఉపాధ్యాయులు రష్యా వెళ్లారు.

బొంబాయిలోని భారతీయ సాంకేతికసంస్థకు రూ. 1.56 కోట్లు విలువచేసే సాధన సామగ్రులు సమకూర్చా చేసినది.

ఈ కార్యక్రమం క్రింద బొంబాయిలోని ఈ సంస్థకు 15 మంది రష్యన్ ప్రొఫెసర్లు, ముగ్గురు అనువాదకులు వస్తారు. రష్యాలోని అన్నతాన్యయన సంస్థలలో సాంకేతిక శిక్షణ పొందడానికి 22 మంది భారతీయ ఉపాధ్యాయులు రష్యా వెళ్లారు.

సర్వోదయ మిత్ర మండలి స్థాపన

హైదరాబాదు, మే 17

ఆంధ్రప్రదేశ్ సర్వోదయ మండలి అధ్యక్షులు ప్రభాకర్ రావు ఈ క్రింది విధముగా తెలియజేస్తున్నారు.

రాష్ట్రపతి సమైక్యతలోనే సర్వ మానవుల అభ్యుదయముందనే భావం ఉండనే సత్యాన్ని గుర్తించి శ్రీ రామకృష్ణ పరమహంస, స్వయముగా సాధనచేసి సర్వమత సమరసభావమును ప్రబోధించారు. గాంధి మహాత్ముడు మరో అడుగు ముందుకు వెళ్ళి సమగ్ర దృష్టితో మానవ జీవితం యొక్క వివిధ శాఖల కార్యక్రమాలను సమన్వయపరచి, నవసమాజ నిర్మాణమునకు బాటలు వేశారు. అందరు అన్ని రంగాల అభివృద్ధికై దారి అనేది ఆకాంక్షతో సర్వోదయసుతత్త్వమును రూపొందించారు.

ప్రస్తుతము శాస్త్రీయ విజ్ఞాన యుగములో మానవాళిని ఎదుర్కొనుచున్న క్లిష్ట సమస్యలను పరిష్కరించ గలిగినది సర్వోదయ మార్గ మనేది నిర్వివాదాంశము. మత, రాజకీయ, సాంఘిక, భౌగోళిక, భాష అడిగాగల ప్రాతిపదికలపై అనులోనున్న విభిన్నత్వ పోకడలను అధిగమించి విశ్వ వ్యాపిత దృక్పథంతో ప్రపంచ శాంతికై, సర్వజనుల శ్రేయస్సు కొరకు కృషిచేయుచున్నది సర్వోదయ ఉద్యమం.

సర్వోదయ ఉత్తమ సారథి పూజ్య వినోబాజీ నినాదం "జై జగత్". ఇంత పరకు ఈ ఉద్యమానికి ప్రత్యక్షంగా నాయకత్వం వహిస్తున్నది అఖిలభారత సర్వసేవా సంఘము. గతమాసాంతములో అరాసుబాగ్ పశ్చిమబెంగాల్ లో వినోబాజీ సమక్షాన జరిగిన అర్ధ సంవత్సర సమావేశం. పరిస్థితులను పర్యవేక్షించి, అధ్యయనకు అనుగుణముగా నామము. నిర్మాణముండవలసిన ఆవశ్యకతను గుర్తించి "అఖిల భారతీయ" అనే పదము వదలివేసి విశ్వసంస్థగా "సర్వసేవా సంఘం" అనే పేరుతో ఇక వ్యవహరించాలని నిర్ణయించెను.

అశాంతి వాతావరణంతో అల్లాడిపోవుచున్న జగత్తుకు అనేక రూపాలనే భారతదేశం కీలకస్థానం. అట్టి దేశంఇట్టి సర్వపరిస్థితులలోతనవిశ్వజనీన ధర్మమును సక్రియముగా నిర్వర్తించవలెనన్న ప్రజాబాహుళ్యం చైతన్యవంతులై, సుసంఘటితులై, ధార్మిక ధ్యేయంతో, త్యాగశీలంతో కార్యోన్ముఖులు కావాలి. దేశంలో ప్రబలియున్న వాస్తవిక వాతావరణాన్ని గమనించి మహత్తర కార్యమును విజయవంతముగా నిర్వహించవలెనన్న సువిశాల ప్రజాబేధిక అవశ్యమని గుర్తించి, అందుకై - తదనుగుణ్యంగా తక్షణం దేశమంతట సర్వోదయ మిత్ర మండలి శాఖోప శాఖలు నెలకొల్పవలెనని నిశ్చయించెను.

సర్వోదయ మండలి సభ్యులైన లోక సేవకుల లేక శాంతి సైనికుల విషయమై పాటించు నియమాలు, సర్వోదయ మిత్రమండలి సభ్యులపట్ల వర్తించ నవసరం లేదు. సర్వోదయ ఉద్యమం సాగించు బహుళ కార్యక్రమాలలో వీటిలో పాల్గొనినను, వీటికి సహకరించినను, లేక అట్టివాటి పట్ల అభిమానం కలిగియున్నను, వారు సర్వోదయ మిత్రమండలిలో సభ్యులుగా చేరుటకు అర్హులే. ప్రస్తుత మత, రాజకీయాది పాక్షిక వ్యవస్థలకు చెందియున్నవారు సహకారం, ఆయా సభ్యత్వాలను కలిగి ఉంటూనే సర్వోదయ మిత్రమండలిలో సభ్యులుగా చేరవచ్చు.

మే 19న సంజీవయ్య కరీంనగర్ పర్యటన

కరీంనగర్, మే 17

కరీంనగర్ జిల్లా యువజన కాంగ్రెస్ కమిటీ కార్యదర్శి శ్రీ కె. రాజారెడ్డి జాబితా మరియు మండల యువజన కాంగ్రెస్ కార్యదర్శులకు ఈ క్రింది విధంగా విజ్ఞప్తి చేస్తున్నారు.

అఖిలభారత కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ సంజీవయ్య ఈ జిల్లాలో యీనెల 19వ తేదీకు డి వివిధ ప్రాంతాలలో పర్యటించగలరు. వారి రాక సందర్భములో జిల్లా కాంగ్రెసు కమిటీ, గుర్తింపు వివిధ సంస్థల తరఫున పెద్ద ఎత్తున సన్మానించడానికి యేర్పాట్లు జరుగుచున్నవి. ఈ సందర్భంలో జిల్లా యువజన కాంగ్రెస్ కమిటీ తరఫున సన్మానించడానికి నిర్ణయించనయినది. కావున ఎక్కువ సంఖ్యలో పాల్గొన విజ్ఞప్తి.

వరదలలో 21మంది మృతి: వేలాది ప్రజలకు నిరాశ్రయం

హైదరాబాద్, మే 17

గత 24 గంటలలో ఇరాన్ తూర్పు ప్రాంతంలో మహాప్రళయమైన వరదలు సంభవించి సుమారు 21మంది మృతి చెందారు. వేలాది ప్రజలు నిరాశ్రయులయ్యారు.

అనేకగా వేలాది ఇండ్లు నాశనమైనవి.

గోలకొండ పత్రిక
తేది: వైశాఖ బ. దశమి
రా 2-38 పూ ఘా రా 1-46
ఉ వ 9-15 మొ: 10-45 వరకు
(శాలివాహన శకము: 29-2-1885
19-5-1963 శని వారము

"మమతం గాదే బహు జన్మము లయ్యెను దీని విడిచి నానా యోని భ్రమణంబుం జాసెద సత్యము లుండ నగు నాకుం బ్రకృతి యాశ్రయ మేలా."

—భారతము (శాంతి)

గోలకొండపత్రిక

ఫోన్ నెం. 35280

18 మే 1968

శని వారము

ఆంధ్ర మహిళాసభ నూతన భవనాలు

—(o)—

ఆంధ్ర మహిళాసభ అరులతుల వ్యయముతో నిర్మించుకొనిన నూతన భవనాల లోనికి నిన్న ప్రవేశించినది. ఆంధ్ర మహిళాసభ నూతన భవనాలకు మన రాష్ట్ర ప్రభుత్వము స్థలమును విరాళముగా యిచ్చినది. ఆంధ్రమహిళా సభ నిర్మాణాత్మక కార్యక్రమములకు యికముందు గూడ రాష్ట్ర ప్రభుత్వము చేయూత ఉండగలదని విశ్వసించవచ్చును.

కొత్తరకం కృత్రిమ దంతాలు

లండన్, మే 16

సన్నటి వైట్లయిన్ లెన్స్టిల్ తో తయారుచేసిన కొత్తరకం కృత్రిమ దంతాలను ఉత్తరంగ్లెండ్ లో ప్రయోగముగా వినియోగించుతున్నారు. దంతవైద్యుడైన మిత్రుని సహాయంతో క్వీన్స్ విశ్వవిద్యాలయం అధ్యాపకుడు ఆచార్య జేర్నాల్డ్ కాస్ లెండ్ రూపొందించినారు. ఈ దంతాలను ఎలెక్ట్రోహైడ్రాలిక్ పద్ధతితో ఇదివరకటికంటేచాలా సన్నటి "కప్పు" ఉంచే దంతాలను తయారు చేస్తున్నారు. ఇప్పుడు మామూలు ప్లాస్టిక్ పలక మందంతో 2.5వ వంతు మందంగా ఉంటుంది ఈ దంతమును కప్పేశారు. "నాలాకుగా ఉన్నయ్. హాయిగా లింక్ తినగలుగుతున్నాను-" అన్నారు ఈ దంతములను ధరించుకున్న వైల్ ఫాస్టు మహిళలలో ఒకరు.

గోలకొండ పత్రిక వితేఖరి

పారిశ్రామిక ప్రగతికి, ఆర్థిక పటిష్ఠతకు అహరహాలు ప్రజలు తీవ్రకృషి చేయాలి

సికింద్రాబాదులో శ్రీ సంజీవయ్య ఉద్బోధ

హైదరాబాదు, మే 17

ఇదివరలో ఎన్నడూ లేనంతగా ప్రజానీకాన్ని అత్యవసర పరిస్థితి సమైక్యపరిచింది. ఈ సమైక్యతను సుస్థిరపరచాలి. దీని విచ్ఛిత్తికై ప్రయత్నిస్తున్న కొందరు వ్యక్తులు పార్టీలకట్ల ప్రజలు జాగ్రత్త వహించి ఉండాలని కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ దామోదరం సంజీవయ్య గత రాత్రి సికింద్రాబాదులో ఏర్పాటుచేసిన బ్రహ్మాండమైన ఒక బహిరంగసభలో హెచ్చరించారు.

శ్రీ సంజీవయ్య వ్యక్తులపేర్లుగానీ, పార్టీలపేర్లుగానీ పేర్కొనలేదు. ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య ఈ సన్నాహ సభకు అధ్యక్షత వహించారు.

సికింద్రాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీతరపున శ్రీ కె.ఎస్. నారాయణ శ్రీ సంజీవయ్యకు ఒక స్వాగత పత్రం సమర్పించి, చదివారు.

ఈ సభలో రక్షణపరికరాల ఉత్పత్తి శాఖ మంత్రి శ్రీ కొత్త రఘురామయ్య మాట్లాడుతూ ఆర్డినెన్స్ కర్మాగారాలలో 90వేలమంది కార్మికులు అత్యంత తీవ్రముగా కృషిచేస్తున్నారనీ, ఉత్పత్తిని పెంచడానికి అహరహాలు శ్రమిస్తున్నారనీ ప్రస్తుతించినారు.

ఆర్డినెన్స్ కార్మికులు జాతీయ రక్షణనిధికి 15 లక్షల రూపాయలు విరాళమిచ్చారని ఆయన తెలిపారు.

దేశం వారినిచూసి గర్వపడవలసి ఉన్నదనీ, "ఉత్తిష్ఠతేదా సర్వ నాశనమో" అన్నదే వారి నినాదమనీ కేంద్ర మంత్రి తెలిపారు.

గతసంవత్సరం ఈ ఆర్డినెన్స్ ఫ్యాక్టరీలో 60 కోట్ల రూపాయల విలువచేసే ఉత్పత్తి జరిగిందనీ, ఈ సంవత్సరపు లక్ష్యం రెండింతలున్నదనీ శ్రీ కొత్త రఘురామయ్య అన్నారు.

అలసత్వం వహించరాదు

చైనా సైన్యం ఏకపక్షముగా ఉపసంహరణ జరిపిన కారణముగా దేశం అలసత్వం వహించరాదని, చైనా గుమ్మం ఎదుటే ఉందనీ, దాన్ని మనం ఎదుర్కోవలసి ఉందని రఘురామయ్య చెప్పారు.

దేశంయొక్క సైనిక శక్తిని పటిష్ఠం చేసుకోవడానికి చర్యలు గైకొనబడ్డాయని ఆయన అన్నారు.

ఆటోమేటిక్ రైఫిళ్లు, విమానాలు దేశంలో ఉత్పత్తి అవుతున్నాయని అన్నారు.

అహరహాలు ప్రజలు తీవ్రకృషి చేయాలి

కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ సంజీవయ్య ప్రసంగిస్తూ అధికజనాభా ఉండటమేగాక, బ్రహ్మాండమైన సైన్యం గలిగిన శక్తివంతుడైన శత్రువు చైనా అనీ, అట్టి శత్రువును ఎదుర్కోవడానికి ఇండియా తనసైనిక శక్తిని పటిష్ఠం చేసుకోవలసిన ఆవశ్యకత ఉందని చెప్పారు. దీని సాధనంకోసం దేశం యొక్క సంపదను పెంచడానికి, ఆర్థికంగా పటిష్ఠం కావడానికీ, పారిశ్రామిక ప్రగతికి ప్రజలు అహరహాలు తీవ్ర కృషి చేయాలని ఉద్బోధించారు.

శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య శ్రీ సంజీవయ్యకు స్వాగతంచెప్పారు. శ్రీ డి.లక్ష్మయ్య వందనసమర్పణ చేశారు.

బొంబాయిలో 240 మంది స్వర్ణకారుల ఉపవాస వ్రతం

బొంబాయి, మే 17

బొంబాయిలోని 240 మంది నిరుపాధికస్వర్ణకారులు ఓవల్ మైదానంలో మూడురోజుల ఉపవాసాన్ని నిన్నప్రారంభించారు. 14 వన్నె బంగారంతోనే నగలు చేయాలన్న నిబంధనలోలగించాలని వారు కోరుతున్నారు.

స్వర్ణకారులంతా నిన్న హర్తాళ్ చేశారు కూడా. కాగా రెండు బంగారు మార్కెటునిన్న బొంబాయిలో మూసి ఉంది.

ఓవల్, మైదానం సచివాలయానికి దక్కనే ఉన్నది. ఈ ప్రదేశానికి వెయ్యిమంది స్వర్ణకారులు ఊరేగింపుగా వచ్చారు. ఏడుగురు స్వర్ణకారులుగలప్రతినిధివర్గం మహారాష్ట్ర ఆర్థికమంత్రిని కలిసింది.

కృష్ణా జిల్లా విద్యార్థికి అమెరికను స్కాలర్ షిప్

న్యూయార్కు, మే 17

కృష్ణజిల్లా, గుంటూరు గ్రామస్థుడు శ్రీ కొసరాజు లీలా కృష్ణ, చైరంబూరు ప్రదార్థకు చెందిన కుమారి అమృతాలిని జేంబర్ మొదటగా పర్యాటు చేయబడిన గొప్పా డెట్టు స్కాలర్ షిప్ లు అభించినవి. ఈ స్కాలర్ షిప్ కు ఎన్నుకోబడిన వారిలో పరిశుములు పేరే, వీరు ఈ స్కాలర్ షిప్ లతో రెండేళ్ళ పాటు అమెరికాలో పై చదువులు చదువుతారు.

ఎమ్. గారలాడెట్టు అండ్ కంపెనీ అనే ఒక ఎగుమతి దిగుమతి వ్యాపారము చేసే సంస్థ ఈ స్కాలర్ షిప్ లను ఏర్పాటు చేసింది. బొంబాయి, న్యూఢిల్లీ, కలకత్తా నగరాలలో ఈ కంపెనీ ప్రతినిధులు ఉన్నారు. ఈ స్కాలర్ షిప్ కార్యక్రమం క్రింద 1963-64, 1964-65 సంవత్సరాలకు ఈ విద్యార్థులకు అయ్యే ఖర్చులను భరించటం జరుగుతుంది.

త్రివేండ్రంలో మరో కాంగ్రెస్ అభ్యర్థి విజయం

త్రివేండ్రం, మే 17

పథనకు ధిట్టా నియోజక వర్గం ఉప ఎన్నికలో రాష్ట్ర అసెంబ్లీకి శ్రీ రవీంద్రనాథ్ కాంగ్రెస్ ఎన్నికైనట్టు నిన్న ప్రకటించబడింది-

ఆయనకు ముగ్గురు పోటీ చేశారు- 9417 ఓట్ల మెజారిటీతో రవీంద్రనాథ్ గెలిచారు.

ఆంధ్ర విశ్వసాహితీ సమితి సంఘంలో మరో ముగ్గురు ప్రముఖులు

హైదరాబాదు, మే 17

ఆంధ్ర విశ్వసాహితీ సమితి సంఘములో కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ దామోదరం సంజీవయ్య, సమాజశాస్త్ర వృద్ధిశాఖ ఉపమంత్రి శ్రీ వి. ఎస్. మూర్తి, బీహార్ గవర్నరు శ్రీ అనంతశయనం అయ్యంగార్ సభ్యులుగా చేర్చుకోబడ్డారు. కార్యనిర్వాహకవర్గ సభ్యులుగా శ్రీయుతులు ఎస్. ఎల్. పాణి, యస్.ఎస్. లింగమ నామినేట్ చేయబడ్డారు. శ్రీ హీరాలాల్ కటారియా, రామమూర్తి మురళీధర్ పబ్లిక్ ఎలక్షన్స్ కమిటీ సభ్యులుగా చేర్చుకోబడ్డారు. ఆంధ్ర విశ్వసాహితీ పుంది ప్రచురణసలహాకమిటీలో శ్రీరామ్మూర్తి చేయును చేర్చుకున్నారు.

అల్లాదుర్గసమితి స్థాయిసంఘాలకు సభ్యుల ఎన్నిక

(గోలకొండ పత్రిక వితేఖరి)

జోగిపేట, మే 17

అందోలుతాలూకా అల్లాదుర్గము పంచాయితిసమితి సమావేశము యీనెల 11 వ తేదీన జరిగినది. యింతవరకు యీబ్లాకు నాన్ బ్లాకుగావుండి బ్లాకుగా రూపొందినది. సమితి అధ్యక్షులు శ్రీ యస్. హనుమయ్య అధ్యక్షతన ప్రథమ సమావేశము జరిగింది. యీక్రింది వారిని కమిటీ సభ్యులుగా ఎన్నుకోనటము జరిగి ది.

స్థాయీసంఘం

శ్రీయుతులు సి. లక్ష్మారెడ్డి (అల్లాదుర్గం) సంగారెడ్డి (పలువంచ) శాంతారావు (ముప్పార్) మల్లారెడ్డి (మల్లంపేట) జి. వి. నరసింహారెడ్డి (బొడిచెర్లపల్లి) చందుపట్ల పుల్లయ్య (శంక్రంపేట).

రెండవ సంఘం

శ్రీయుతులు కిష్టారెడ్డి (మంబాపురం) రాజయ్య (కొడిప్యాక) రామయ్య (యిస్నూరు) వెంకయ్య (పుతులూరు) అంబటిలక్ష్మయ్య (అల్లాదుర్గం) కల్లేటి శంకరయ్య (పాపన్నపేట).

మూడవ సంఘం

శ్రీయుతులు గొల్లకొలకు రామయ్య (పిలువెర) ఎల్లాల బాలయ్య (తొగ్గాలు) పోచయ్య, లక్ష్మయ్య (తుప్రాన్); గుజ్జరి హనుమయ్య, బజారు నారాయణ.

నాల్గవ సంఘం

శ్రీయుతులు పెంటయ్యగారు (లింగాయిపల్లి) బాపురావు (కోళ్ళపల్లి) నారాయణరెడ్డి, పుల్లయ్య, మన్నలింగయ్య, ఎన్. మాణిక్యం.

ఐదవ సంఘం

శ్రీయుతులు వీరభద్రప్ప (కొత్తపల్లి) మోతిలాల (పిలువెర) వెంకయ్య (జహీరాబాద్) పురుషోత్తమాచారి (పెద్దాపూర్) జగన్నాథరెడ్డి (పలువంచ) నరసింహారెడ్డి (రాంపురం).

అమ్రోహా, ఫరూకాబాదులో ఎన్నికల ప్రచారము తీరుతెన్నులు

లక్నో, మే 17

ఉత్తర ప్రదేశ్ లో మే 19న జరుగనున్న ప్రధాన ఉపఎన్నికలలో 15 లక్షల మంది వోటర్లు పోలింగ్ లో పాల్గొనగలరని అశిస్తున్నారు.

వోటర్లు లోకసభకు ముగ్గురు సభ్యులను, రాష్ట్ర విధాన సభకు యిద్దరినీ ఎన్నుకోవలసిఉంది. ఈఉప ఎన్నికలలో మొత్తం 5 నియోజకవర్గాలున్నాయి.

మూడు పార్లమెంటు స్థానాలకు 15 మంది, రాష్ట్రవిధానసభకు 7 గురు పోటీచేస్తున్నారు.

మూడు పార్లమెంటరీ నియోజకవర్గాలయిన అమ్రోహా, జనపూర్, ఫరూకాబాదుల్లో రెండు విధానసభ నియోజకవర్గాలలో ఎన్నికల ప్రచారం తారస్థాయి అందుకున్నది.

అమ్రోహా, ఫరూకాబాదు ఎన్నికలలో ప్రచారం ఉద్ధృతముగా సాగుతున్నది.

అమ్రోహా స్థానానికి కేంద్ర నీటి పారుదల మంత్రి శ్రీ హఫీజ్ ఇబ్రాహీం, ఆచార్యకృపలానీ, మరో ఆరుగురు ఇండిపెండెంట్ అభ్యర్థులు పోటీ చేస్తున్నారు.

కేస్కరుకు పోటీ

ఫరూకాబాదు స్థానానికి శ్రీ బి.వి. కేస్కర్, డాక్టర్ రామమనోహర్ లోహియా, ఒక ప్రజానీకపార్టీ మరో ఇండిపెండెంటు అభ్యర్థిపోటీచేస్తున్నారు ఉత్తర బొంబాయిని గుర్తుచేసే

అమ్రోహా

అమ్రోహా వాతావరణము ఉత్తర బొంబాయిని గుర్తుచేస్తుంది. గతసాధారణ ఎన్నికలలో ఉత్తర బొంబాయి సీటుకు కృష్ణమేనన్‌కు ఆచార్యకృపలానీ పోటీచేసి, ఓడిపోయిన విషయం మాపాఠకులకు విదితమే.

అమ్రోహా ఉప ఎన్నికకు పోటీ చేస్తున్న ఇతర అభ్యర్థులలో రిపబ్లికన్ నాయకుడు శ్రీ హరిమోరిస్ కపూర్ మెలాయ్ ప్రస్తుత రాష్ట్ర విధానసభ సభ్యులు పోటీనుండి విరమించుకున్నారు. ప్రస్తుతం ఆచార్య కృపలానీ తరఫున తీవ్రంగా ప్రచారం చేస్తున్నారు.

ఫరూకాబాద్ ఉప ఎన్నికకు పోటీ చేస్తున్న డాక్టర్ రామమనోహర్ లోహియా గత ఎన్నికలలో ప్రధానమంత్రి నెహ్రూకు పోటీ చేసినప్పుడు ఓడిపోయారు.

కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ బి. వి. కేస్కర్ గత సాధారణ ఎన్నికలలో ఇండిపెండెంట్ అభ్యర్థి శ్రీ గౌరీశంకర్ చేత ఓడింపబడ్డారు.

రక్షణ మంత్రి ప్రచారం

25 మిలియన్ సైనికదళ సంఖ్యను పెంచడానికి సంకల్పిస్తున్నదనీ, దేశరక్షణ యావజ్జాతి భాధ్యతనీ, సమంజసమైన విధానాల ద్వారా రక్షణ శక్తిని పెంచుతూ వాలని రక్షణ మంత్రి శ్రీ వై. బి. చ్యవన్ నిన్న ఇక్కడ అన్నారు.

ఫరూకాబాదులో ఏర్పాటు చేసిన ఒక బహిరంగసభలో శ్రీ చ్యవన్ మాట్లాడుతూ కాంగ్రెస్ అభ్యర్థి బి.వి. కేస్కర్ (మాజీ బ్రాడ్ కాస్టింగ్ మంత్రి) ని గెలిపించి ప్రభుత్వము అమలు జరిపిస్తున్న విధానాలలో, నెహ్రూ నాయకత్వంలోనూ ప్రజానీకం తమ విశ్వాసాన్ని ప్రకటించాలని శ్రీ చ్యవన్ ఉద్బోధించారు.

శ్రీ కేస్కరు తరఫున ప్రచారము చేయడానికి ఈ సభ యేర్పాటుచేయబడింది. పోలింగ్ కు ఇక రెండు రోజులే ఉంది. శ్రీ కేస్కరుకు లోహియాపోటీ చేస్తున్నారు.

ఆఫ్రికా విదేశాంగ మంత్రులచే పెకింగ్ అభ్యర్థన త్రోసివేత

అడిస్ అబాబా, మే 17

ఈ నెలాఖరున జరుగనున్న ఆఫ్రికా శిఖరాగ్ర సమావేశంలో అధికార పరిశీలకులుగా ప్రాతినిధ్యం వహించడానికి పెకింగ్ చేసిన అభ్యర్థనను ఆఫ్రికా విదేశాంగ మంత్రులు త్రోసివుచ్చినట్లు అధికారికంగా తెలియవచ్చింది ఆఫ్రికా విదేశాంగ మంత్రుల సమావేశం నేడు ప్రారంభమై ది. ఏడుగురు జులపాటుకొనసాగుతుంది.

ఈ శిఖరాగ్ర సమావేశానికి హాజరుకావడానికి ఆఫ్రికాకు చెందిన పరిశీలకుడికి అనుమతి ఇవ్వరాదని మంత్రులు నిర్ణయించుకున్నారు.

మధ్యప్రదేశ్ లో 41 మంది దోపిడీ దొంగల హతం

మధ్యభారత సంవత్సరం మొదటి నాలుగు నెలలలో

భోపాల్, మే 17

వర్తమాన సంవత్సరంలో మొదటి నాలుగు నెలల్లోను 41 మంది దోపిడీ దొంగలు హతమార్చబడ్డారు. పోలీసులకు దోపిడీ దొంగలకు జరిగిన ఘర్షణల్లో 157మంది దొంగలు పట్టుబడ్డారు.

ఈ సమీక్షా కాలంలో 19హత్యలను ఈ దోపిడీదొంగలు జరిపారు 56 దోపిడీలు జరిగాయి కూడా. ఈ అత్యాచారాలన్నీ న్యాయపుస్తుల మీదనే యీ దోపిడీదొంగలు సాగించారు.

క్వైమంగా గార్డన్ కూపర్ భూమిచేరిక

18 వ ప్రదక్షిణ సమయంలో అంతరిక్షనౌక యంత్రాలు చెడినా రోదసీ యాత్రికుని విజయం

కేప్ కానవరల్, మే 17

అమెరికా వ్యోమగామి గార్డన్ కూపరు భూమిచుట్టూ 22 ప్రదక్షిణలు పూర్తిచేసుకొని క్షేమంగా పసిఫిక్ ప్రాంతంలో నిన్న భూమికి చేరాడు.

ఆతడు అంతరిక్షయాన సుఖంగా నిరాటంకంగాచేరాడుగాని శైయిత్-7 అంతరిక్ష నౌకను భూమికి దింపడంలో స్వల్పం కొంత కష్టపడవలసివచ్చి ది. అంతరిక్షనౌక యంత్రభాగాలు కొన్ని చెడిపోయినందున ఎన్నో సార్లు దాన్ని క్రిందికి దింపే క్రమంలో కూపర్ విఫలుడై చివరకు యంత్రాలన్నీ కాకతాళీయముగా ఆ అంతరిక్ష నౌకను భూమికి చేర్చుకోగలిగాడు.

ఆతడు అంతరిక్ష నౌకను క్రిందికి దింపడంలో ఏ సూత్రం పొరబాటు చేసినా భూ వాతావరణ పరిధిలోకి రాగానే అంతరిక్ష నౌకతోపాటు మండిపోయే వాడేగాని అతడు క్షేమం అంతరిక్ష యాత్రచేసిన జాన్ గ్లెన్ కాపిచిన సూచనల ప్రకారం ప్రవర్తించి జాగ్రత్తగా క్రిందకు దిగగలిగాడు.

నిజంగా కూపర్ క్షేమంగా క్రిందికి దిగుతాడని ఎవరూ భావించలేదు. ఆతని క్షేమానికై ప్రార్థనలు జరుపాల్సిందిగా అమెరికన్ కేంద్రాలు ప్రేక్షకగోపాలకు విజ్ఞప్తిచేసినట్టు వార్తలు వచ్చాయి.

గార్డన్ కూపర్ మొత్తంమీద 22 గంటలు 20 నిమిషాలు అంతరిక్షంలో ఉన్నాడు.

కూపర్ ప్రయాణ చేసిన అంతరిక్ష నౌక పసిఫిక్ మహాసముద్రంలో పడగానే సముద్రం లోతుల్లోకి వెళ్ళి తన కొట్టగల బృందం వచ్చి ఆ అంతరిక్ష నౌక మందసంకోసం గాలించింది. ఒకవేళ కూపర్ క్షేమంగా ఉన్నట్లు తెలుపడానికై పచ్చజెండా చూపించాడు.

గార్డన్ కూపర్ అనుకున్న రీతిని భూమికి క్షేమంగా చేరుకోగలిగినందుకు అధ్యక్షుడు కెనెడీ ఆశ్చర్యంతో తన్ని ప్రకటించాడు.

కూపర్ 18 వ సారి భూప్రదక్షిణ జరుపుతుండగా ఆటోమాటిక్ యంత్రాలు చెడిపోయినట్లు హెచ్చరిక సంకేతాలు వెలిగాయి. వెంటనే ఆతడు ప్రవేశించి యంత్రాలమీద ఆధారపడకుండా తానే స్వయంగా అంతరిక్ష నౌకను అమర్చిన ఇతర యంత్రాలను వాడాడు. దానితో ఆతడు మిగిలిన నాలుగు ప్రదక్షిణలు పూర్తిగావించుకొని క్షేమంగా క్రిందకు రాగలిగాడు.

కూపర్ మందసం పసిఫిక్ సముద్రంలోపడిన 367 ని మిషాల్లోనే ఆతనిని కాపాడడం జరిగింది. ఆతనిని ఒక నౌకమీదకు చేర్చారు. గౌరవ సూచకగా ఆతనిని ఆహ్వానిస్తూ ఎర్రజెండా పరిచారు.

కూపర్ ఆరోగ్యంగానే ఉన్నాడని డాక్టర్లు పరిశీలించి చెప్పారు.

గయ స్టేషనులో చక్కెర పట్టుబడి

గయా, మే 17

బిహారునుండి రాష్ట్రేతర ప్రాంతాలకు పంపడానికై గయా రైల్వేస్టేషనుకు చేర్చబడిన 20 వేల రూపాయల విలువగల చక్కెరను నిన్న దాడిచేసి గయా సబర్ నన్లయి అధికారులు పట్టుకున్నారు.

వాల్స్‌తో కృష్ణమాచారి చర్చలు

వాషింగ్టన్, మే 17

భారత ప్రభుత్వ ఆర్థిక, రక్షణ శాఖల సమన్వయ పాలన మంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారి, నిన్న చెస్టర్ బౌల్స్‌తో కలుసుకొని సంభాషణలు జరిపారు.

ఇండియాలోని పరిస్థితి, భారత రక్షణ అవసరాలపై బౌల్స్, కృష్ణమాచారి చర్చలు జరిపారు.

వాషింగ్టన్‌లోని భారత రాయబారి శ్రీ బి. కె. నెహ్రూ, విదేశాంగ కార్యదర్శి శ్రీ యం. వి. దేశాయి, కృష్ణమాచారి వెంట ఉన్నారు.

ఉప రాష్ట్రపతి జాకిర్ హుసేన్ ఆగమనం

హైదరాబాద్, మే 17

భారత ఉపరాష్ట్రపతి డాక్టర్ జాకిర్ హుసేన్ నేటి ఉదయం "పుష్పక్" విమానంలో ఇక్కడికి విచ్చేశారు. మరుగురోజులపాటు ఇక్కడ ఉంటారు.

బేగంపేట విమానాశ్రయంలో గవర్నర్ జనరల్ శ్రీ నగేశ్, రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి, ఆయన మంత్రివర్గ సభ్యులు, శ్రీమతి దుర్గాబాయి దేశ్‌ముఖ్, బి. రామకృష్ణారావు, మేయర్ నుముదినీదేవి ఉపరాష్ట్రపతికి స్వాగతమిచ్చారు.

డాక్టర్ జాకిర్ హుసేన్‌కు పెక్కు పూలమాలలు వేశారు.

విమానాశ్రయానికి విచ్చేసిన ప్రముఖ అధికారులను, అనధికారులను ఉపరాష్ట్రపతికి గవర్నర్ పరిచయం చేశారు. పరిచయాలు అయిన తర్వాత ఉపరాష్ట్రపతి గవర్నరుతో కలసి రాజభవన్‌కు వెళ్ళారు.

శ్రీయుతులు గొట్టిపాటి బ్రహ్మయ్య, మాజీ ఉపముఖ్యమంత్రి కె.వి. రంగారెడ్డి, యం. పురుషోత్తం, శివకుమార్ లాల్, డి.డి. ఇమ్లియా, శ్రీమతి సీతాయశ్వర్, అర్బర్ అలీఖాన్, ఎస్. జైపాల్ రెడ్డి, వి.వి. జాదా, దేవులపల్లి రామానుజరావు, భారత చంద్రన్నా, మల్లారెడ్డి, ప్రభృతులు ఉపరాష్ట్రపతికిస్వాగతంచెప్పినవారిలో ఉన్నారు.

శ్రీ కొండావెంకటరంగారెడ్డితో ఉపరాష్ట్రపతి ఇష్టాగోష్ఠి

హైదరాబాదు, మే 17

ఉపరాష్ట్రపతి డాక్టర్ జాకిర్ హుసేన్ ఈ మే ఆంధ్రప్రదేశ్ మాజీ చీఫ్ మంత్రి శ్రీ కొండావెంకటరంగారెడ్డి గృహానికి వెళ్ళి ఆయనతో గంటపాటు వేరు ఇష్టాగోష్ఠి ముచ్చటించారు.

విజ్ఞానశాస్త్రబోధనలో నూతన పద్ధతులు

నాలుగు గోష్ఠుల యేర్పాటు

న్యూఢిల్లీ, మే 17

విజ్ఞానశాస్త్ర బోధన, పాఠ్యపుస్తకాల పద్ధతులలో నూతన అభివృద్ధులను గురించి సెకండరీ స్కూలు ఉపాధ్యాయులను తెలియజేయటానికిగాను విశ్వవిద్యాలయ గ్రాంట్ల సంఘం, విద్యాపరిశోధన, శిక్షణకు జాతీయ మండలి, ఉపాధ్యాయుల కళాశాల కొలంబియా విశ్వవిద్యాలయజట్టు. అమెరికా అంతర్జాతీయాభివృద్ధి సంస్థ సమష్టిగా ఈ సంవత్సరం వేరుగా నాలుగు గోష్ఠులలో, మొత్తం నాలుగు నుంచి ఎనిమిది వారాల కాలంలో, నాలుగు గోష్ఠులను యేర్పాటు చేస్తున్నాయి.

భౌతికశాస్త్రం, శారీరక శాస్త్రం, రసాయనిక శాస్త్రం, గణిత శాస్త్రం విషయాలపై ఈ గోష్ఠులు జరుగుతాయి. ప్రఖ్యాతి వహించిన విజ్ఞాన శాస్త్రవేత్తలు వీటికి డైరెక్టరుగా పని చేస్తారు.

విజ్ఞానశాస్త్రం, గణిత శాస్త్రం విషయంలో ఉపాధ్యాయుల అవసరాలు తీర్చటానికి యివి యేర్పాటు చేయబడుతున్నాయి. వారివారి పట్టణాలతో ఉపాధ్యాయుల సామర్థ్యాన్ని పటిష్టం చేయటం వీటి ఉద్దేశమైయుంది. ఉపాధ్యాయులలో పరిశీలనా దృక్పథాన్ని పెంపొందించి, శాస్త్రప్రయోగ ఫలితాల ఆధారంతో నూతన సత్యాలను విడమరచి చెప్పగలశక్తిని వృద్ధి చేయడం ఈ గోష్ఠులలో శ్రద్ధవహించబడుతుంది. ఈ గోష్ఠులను యేర్పాటు చేయటంలో ఢిల్లీ, పూనా, బరోడా విశ్వవిద్యాలయాలు, విశ్వవిద్యాలయ గ్రాంట్ల సంఘం. విద్యాపరిశోధన, శిక్షణకు జాతీయమండలితో సహకరిస్తున్నాయి.

అఖిలభారత ప్రాతిపదిక మీద ఈ గోష్ఠులకు దరఖాస్తులుఆహ్వానించబడినాయి- 600కు పైగా దరఖాస్తులు రాగా మొత్తం 160 మంది ఉపాధ్యాయులను (ఒక్కొక్క గోష్ఠికి 40 మంది చొప్పున) వీటిలో పాల్గొనటానికి ఎన్నుకొన్నారు.

ఈ ఉపాధ్యాయులకు కొత్త పుస్తకాలను పరిచయం చేయటమేగాకుండా ఈ గోష్ఠులలో అమెరికాలోగణిత శాస్త్రం, భౌతిక శాస్త్రం, శారీరక శాస్త్రంలో అభివృద్ధి పరచిన కొత్త పరికరాలు చవైన సెకండరీ పాఠశాలలలో సులభంగా తగు విధంగా అనుసరించ వీలౌతుందేమో తెలుసుకోవ ప్రయత్నించ బడుతుంది. వాషింగ్టన్ లోని నేషనల్ సైన్స్ ఫౌండేషన్ అభివృద్ధి పరచిన లాబొరేటరీ పరికరాలు ఫిల్మ్‌లుగూడా ఈ గోష్ఠులకు అందచేయబడతాయి. ఈ గోష్ఠులలో ఒక్కొక

సూర్యునికీ, నక్షత్రాలకీ కాంతి ఎక్కడిది?

సూర్యుడూ, నక్షత్రాలూ ఎందుకు ప్రకాశిస్తాయి? అవి ఎంత కాలము వుంటాయి? చాల కాలముగా దీనికి సంతృప్తికరమైన సమాధానం దొరకలేదు. ఈ మధ్య జరిగిన అణుశాస్త్ర పరిశోధనలు సమాధానము ఇస్తున్నాయి.

అణువులో బ్రహ్మాండమైన శక్తి ఇమిడి వుంది. నేడు భౌతిక శాస్త్రజ్ఞులు అణువును బద్దలు కొట్టి, ఒక రసాయనిక పదార్థాన్ని మరొక రసాయనిక పదార్థంగా మార్చడం ద్వారా ఆ శక్తిని విడుదల చేస్తున్నారు.

అయితే, సూర్యునిలోని, నక్షత్రాలలోని పరిస్థితులు మన లేబరేటరీలలో లాగ వుండవు. సూర్యునియొక్క, చాల నక్షత్రాల యొక్క మధ్య భాగంలో వుండే వేడిమి 1కిన్నర కోట్ల నుండి 2 కోట్ల డిగ్రీల వరకూ వుంటుంది. అక్కడి ఒత్తిడి కూడ భూమి మీద వుండే గాలి ఒత్తిడి కంటె కొన్ని కోట్ల రెట్లు ఎక్కువగా వుంటుంది. అందుచేత నక్షత్ర సంబంధమైన వాయువు మనకు తెలిసిన వాయువుకు భిన్నంగా వుంటుంది. కాని, ఆ వాయువులో కూడ మన భూమి మీద వుండే వాయువులోని రేణువులలాంటివే వుంటాయి. ఇక్కడ వర్తించే భౌతిక శాస్త్ర సూత్రాలే అక్కడా వర్తిస్తాయి. దానిని బట్టే మనం సూర్యుని గురించి, నక్షత్రాలను గురించి తెల్సుకోగల్గుతున్నాం.

హైడ్రోజన్, హీలియంగా మారుతుంది

నక్షత్ర వాయువులోని రేణువులు ఎంతో వేగముతో కదలాడుతూ ఉండడమువల్లనే వాటిలో అంత వేడిమి కలుగుతోంది. ఒత్తిడీ, ఆ రేణువుల సాంద్రతా ఎక్కువగా ఉండడమువల్ల వాటి మధ్య రాపిడి తప్పదు. ఆ రేణువులు ఒక దానితో ఒకటి ఢీకొనడము వల్ల అణు నిర్మాణములో మార్పులు సంభవిస్తాయి. ఫలితముగా సూర్యుని లోను, నక్షత్రాలలోను ఉండే హైడ్రోజన్, హీలియంగామార్పుచెందుతోంది. అదే సూర్యకాంతికీ, నక్షత్ర కాంతికీ మూలం.

మరికొన్ని మార్పులు

ఈ అణు నిర్మాణములో జరిగే మార్పులు, సూర్యునియొక్క నక్షత్రాలయొక్క మధ్య భాగములోనే గాక, ఇతర భాగాలలోకూడా జరుగుతున్నాయి. ఆ భాగాలు ఖగోళ సంబంధమైన అయస్కాంత రంగాలకు చెందినవై ఉన్నాయి. అక్కడ సంభవించే మార్పులుఅయస్కాంతస బంధమైనవి.

పైన చెప్పిన రెండురకాల మార్పులకీ, సూర్యునినుండి వెలుపడుతున్న కాస్మిక్కు కిరణాలకీ, క్రొమోస్ఫియరుకు మెరుపులకీ, ఆల్ట్రావైలెట్ ప్రసారాలకీగల సంబంధము ఏమిటో తెలుసుకోడానికి రాకెట్లద్వారానూ, కృత్రిమ గ్రహాలద్వారానూ ప్రయత్నాలుజరుగుతున్నాయి.

సూర్యుడెంత కాలం వెలుగుతాడు?

హైడ్రోజన్, హీలియంగామారుతూ ఉండడమువల్లనే కనక సూర్యుడు ప్రకాశిస్తూ ఉంటే, కొంత కాలానికి ఆ గోళములో ఉన్న హైడ్రోజన్ అంతా ఖర్చు అయిపోదా? అప్పుడు సూర్యుడు లేకుండా పోడా?

ఇది కొంచెము కష్టమైన ప్రశ్నే, కాని పరిశోధనలద్వారా తెలిసినదేమంటే, సూర్యునిలో సగానికిపైగా హైడ్రోజన్ ఉంది. అది ఇప్పుడు హీలియముగా మారుతున్న వేగాన్ని బట్టి చూస్తేకొన్నికోట్లసంవత్సరాలవరకూ సరిపడ హైడ్రోజన్ సూర్యునిలో ఉంది. అందుచేత మనకిప్పుడా భయమేమీ లేదు.

—ప్రొఫెసరు అల్లామానివిచ్

జులై 20న హైదరాబాద్‌కు రాష్ట్రపతి రాక

హైదరాబాదు, మే 16

జులై 20వ తేదీన రాష్ట్రపతి డా॥ రాధాకృష్ణన్ హైదరాబాద్‌కు వస్తున్నారు. వీరు దాదాపు మూడు వారాలు రాష్ట్రపతినిలయంలో ఉంటారు.

సైన్యంలో చేరి

మాతృభూమికి సేవచేసే అవకాశం పొందండి

★

విద్యార్హతలనుబట్టి రేడియో ఇంజనీరు, ఎలక్ట్రీషియన్, యంత్ర పరికరాల మెకానిక్, మోటారు మెకానిక్, మోటారు డ్రైవరు, ఫిట్టరు, వెల్డర్, కార్పెంటర్, కమ్మరి, కళాయి పని, గుమాస్తా, స్టోర్‌మెన్, ఇతర నిపుణతలేని కార్మికులుగా సైన్యంలో చేరవచ్చు. సికింద్రాబాదులోని క్లబ్ రోడ్డులో 219 నెంబరు గృహంలో కొత్తగా రిక్రూటుమెంటు ఆఫీసును ప్రారంభించారు.

వారంలో ఏ రోజైనా ఉ॥ 8-00 గంటలనుంచి సాయంత్రం 6-00 గంటల వరకు ఆఫీసరు ఇన్చార్జి, క్యాప్టెన్ యన్. యన్. జంబోట్కర్‌ను సంప్రదించవచ్చు.

హయిద్రాబాదు, రెడ్‌హిల్స్‌లోని కాన్సరు ఆసుపత్రిలోనూ, రేడియో సంస్థలోనూ రిక్రూటింగ్ కేంద్రాన్ని తాత్కాలిక సమాచార కేంద్రాన్ని నెలకొల్పడం జరుగుతుంది. ఈ కేంద్రంకూడా రోజూ ఉదయం 8-00 గంటలనుంచి పనిచేస్తుంది.

తమ వృత్తి పనివారికి సైన్యమే ఉచితంగా శిక్షణ ఇస్తుంది. అంతేగాక భోజనం, వసతి, దుస్తులు ఉచితంగా ఇవ్వబడతాయి. రెండు నెలల సెలవు, స్వస్థలానికి రాకపోకల ఖర్చు ఇవ్వబడతాయి. శిక్షణ కాలంలో యన్. యన్. సి. మెట్రిక్‌కి నెలకు రు. 77.50లు ఇతరులకు నెలకు రు. 62.50 చొప్పున ప్రారంభ వేతనం ఇవ్వబడుతుంది.



హైదరాబాద్-ఎ

ఆదివారం మే 19

405.4 మీ (740 కిలో సై)

ఉ॥ 6-30 సుప్రభాత్, 6-40 ఆం-వా, 6-45 భక్తిరంజని, (విజయవాడనుండి 8లే), 6-55 సూక్తి ముక్తావళి, 7-00 తె-వా, 7-15 ప్రస్తుతాంశం, 7-20 సంగీత శిక్షణ 7-30 అమరవాణి (విజయవాడనుండి 8లే, 7-45 మాంటాసితార్ 8-00 ఆం-వా, 8-15 దేశభక్తి పాటలు, 8-30 పిల్లలకు పాటలు 9-00 బాల్చోంబేలియే 9-30 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 చిత్రజగత్ 1-00 రంగవల్లి 1-40 హిం-వా, 1-50 తె-వా, 2-00 ప్రాదేశిక్ సుగం సంగీత్, 2-10 ఉ-వా, 2-20 బాల విహారం 3-00 తరుణభారతి 4-00 ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-20 నగరవాణి 7-00 తె-వా, 7-15 మెహఫిల్ షేర్: స్త్రీయకవిత (ఉర్దూ), సాగర్‌నిజామి 7-30హైదరాబాద్ లివలె, 8-00 చిత్రసీమ 8-30 ఢిల్లి నుండి 8లే 8-40 మాంటేటి: సితార్ 8-55 ప్రస్తుతాంశం 9-00 ఆం-వా, 9-15 ఉ-వా, 9-30 (ఢిల్లినుండి 8లే), 9-45 సుగం సంగీత్: 10-00 మాంటేటి: సితార్ 10-30 ఆం-వా, 10-35 వాతావరణ సూచన జనగణమన, ప్రసార సమాప్తి.

హైదరాబాద్-బి

89.42 మీ (3355 కిలోసై)

ఉ॥ 6-30 హైదరాబాద్ ఎ వలె, 7-45 ప్రసార సమాప్తి.

49.02 మీ (6120 కిలో సై)

8-00 హైదరాబాద్ ఎవలె, 8-30 ఇ, నాగరాజు 9-30 ప్రసార సమాప్తి.

42.02 మీ (7140 కిలోసై)

మ॥ 12-30 హైదరాబాద్ ఎవలె, 2-10 చిత్తూరు సుబ్రహ్మణ్య పిళ్ళై 2-20 హైదరాబాద్ ఎ వలె, 4-00 ప్రసార సమాప్తి.

60.12 మీ (4990 కిలోసై)

సా॥ 6-00 హైదరాబాద్ ఎవలె, 6-20 గ్రామస్థుల కార్యక్రమము 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-30 వాద్యసంగీత 7-45 స్వాతంత్ర్యము అత్యవసర స్థితి అను శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి ఆంగ్ల ప్రసంగమునకు తెలుగు 8-00 హైదరాబాదు ఎ వలె, 9-15 ఆంగ్లంలో 9-30 హైదరాబాద్ ఎ వలె, 10-00 సంగీతామృతం 10-30 హైదరాబాదు ఎ వలె, 10-35 ప్రసార సమాప్తి.

విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉ॥ 6-30 శుభోదయం, 6-35 ప్రసార విశేషాలు, 6-40 ఆం-వా, 6-45 భక్తిరంజని: 6-55 సూక్తి ముక్తావళి, 7-00 తె-వా, 7-15 నేటి విశేషం, 7-20 సంగీత శిక్షణ, 7-30 అమరవాణి 7-45 త్యాగరాజ కృతిసమామ్నాయ: ఎమ్. బాల మురళీకృష్ణ 8-00 ఆం-వా, 8-15 దేశ భక్తి గేయాలు 8-30 పాలవెల్లి 9-00 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 టి. ఆర్, మహాలింగం, వేణువు 1-00 రంగవల్లి (హైదరాబాద్‌నుండి 8లే), 1-40 హిం-వా, 1-50 తె-వా, 2-00 ప్రసార సమాప్తి.

3-00 తరుణభారతి (హైదరాబాద్ నుండి 8లే), 4-00 ప్రసార సమాప్తి.

60.12 మీ (4999 కిలో సై)

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-20 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-30 శ్రీరంగం గోపాలరత్నం డి. పాండురంగరాజు: వయొలిన్, కొర్రిపాటి హనుమంతరావు: మృదంగం 7-45 'స్వాతంత్ర్యము అత్యవసర పరిస్థితి" అను శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి ఆంగ్ల ప్రసంగమునకు తెలుగు 8-20 ప్రసంగం గోపాలరత్నం 8-30 ఢిల్లినుండి 8లే, 8-40 ఫిల్మ్ సంగీతం 8-55 ప్రస్తుతాంశము, 9-00 ఆం-వా, 9-15 ఆంగ్లంలో 9-30 ఢిల్లినుండి 8లే), 9-45 లలితసంగీతం: వి. లక్ష్మి 10-00 తిరుపతి పొన్నారావు: వయొలిన్, 10-30 ఆం-వా, 10-35 ప్రసార సమాప్తి.

రాష్ట్రపతికి ఇరాన్ రాజు విందు

టెహరాన్, మే 17

రాష్ట్రపతి డా॥ రాధాకృష్ణప్రస్తుత ఇరాన్ పర్యటనలోఉన్న సందర్భంగా ఆయన గౌరవార్థం ఇరాన్‌రాజు షా, రాణి ఫరాలు గతరాత్రి విందు జరిపారు.

స్వతంత్ర ఆఫ్రికాదేశాల విదేశాంగ మంత్రుల సమావేశం

ప్రపంచంలో ఈ నాడు గమనించదగిన సంఘటనలలో ఆఫ్రికా విమోచనోద్యమం ఒకటి. ఈ ఖండంలో ఎంతో సువిశాల ప్రాంతాలకు స్వాతంత్ర్యం లభిస్తున్నది. ఆఫ్రికన్‌లంతా ఆనందాతిరేకంతో "ఉహురు" అటూ ఎలుగెత్తి మనసారా నినాదాలు చేస్తున్నారు. ఆఫ్రికన్ భాషలో "ఉహురు"-అంటే వలసపాలన నుంచి విముక్తి చెంది క్రొత్తగా స్వేచ్ఛా జీవితంలో అడుగిడటం అన్నమాట. అయితే స్వాతంత్ర్యం ఒక్కటే చాలదు. దానితోపాటు ఆర్థిక పునర్నిర్మాణం కూడా జరగటం అవసరం అంతేకాదు. సమైక్యతను సాధించాలనే ఆకాంక్ష ఆఫ్రికా ఖండమంతటా ఈనాడు బ్రహ్మాండంగా వ్యక్తమవుతున్నది. అక్కడ ఒక నూతన శకం ప్రారంభమయింది.

సమైక్యతను సాధించాలన్న ఈ కృషికి అవరోధం కొంతకలిగింది. కాని అంతమాత్రంచేత ఆ చైతన్యం ఏమీ క్షీణించ లేదు. ఇందుకు తార్కాణమే ఇథియోపియా రాజధాని అడిస్ అబాబాలో నిన్న మొదలయిన స్వతంత్ర ఆఫ్రికన్ రాజ్యాల విదేశాంగమంత్రుల మహాసభ. ఈ సభ మొత్తం వారము రోజులపాటు జరుగుతుంది. నవరస భరితమయిన నాటకానికి ఆదిలో తెర లేవడం వంటిదే ఈ సభ. ఇతకంటె ప్రధానమయింది వచ్చే బుధవారము నాడు ప్రారంభం కానున్న రాజ్యాధినేతల సమావేశం.

క్రిందటి సంవత్సరారంభంలో లాగోస్ నగరంలో జరిగిన శిఖరాగ్ర సమావేశంతో పోల్చినట్లయితే సమైక్యతా సాధనకోసం ఇప్పుడు జరిగే చర్చలలోనే మరింత హెచ్చుమంది దేశాలవారు పాల్గొంటున్నారని చెప్పవచ్చు. కానఫ్రాంకోవర్గపు దేశాలు-అంటే ఘానా, గినీ, మాలి, మొరాకో సమైక్య అరబ్ రిపబ్లికు ఈ చర్చల్లో పాల్గొంటాయి. మొరాకో రాజు హసన్ ఒక్కరుమాత్రమే ఈ సంప్రదింపులలో పాల్గొనక పోవచ్చునని అనుకుంటున్నారు. పోతే మనోరిలియా, బ్రాజావిల్ వర్గాలకు చెందిన దేశాలు ప్రధానముగా ఈ సమాలోచనల్లో తప్పకుండా పాల్గొంటాయి.

అడిస్ అబాబా సభలో చర్చింపబడుతున్న కార్యక్రమావళి వివాదాస్పదమయిందేమీ కాదు, ఇది సర్వ సమగ్రమయిందేనని చెప్పాలి. ఎందుచేతనంటే వలసపాలన తాలూకు వాసన అసేది ఎక్కడా లేకుండా తుడిచి పెట్టడం ఆఫ్రికా యావత్తూ ఆర్థికంగా వృద్ధిలోకి వచ్చేట్టుచూసటం. ఇంతకుముందు ఉదాహరించిన మూడు వర్గాల దేశాలనూ కలుపుతూ ఆఫ్రికా అంతటికీ ఒక బృహత్ప్రణాళికను రూపొందించడ - ఈ వ్యవహారాలన్నీ ఈ సభలో చర్చించబోతున్నారు. లాగోస్‌లో నిరుడు జరిగిన సమావేశంలో పేర్నేరు ఆఫ్రికన్ దేశాల మధ్య సాంకేతిక ఆర్థిక రంగాలలో సమైక్యతను సాధించటం పట్ల ఎక్కువ శ్రద్ధచూపారు. అంటే అంతమాత్రంచేత వారు వలసపాలన విధానాన్ని జాతి విచక్షణ విధానాన్ని గర్హించలేదని అర్థంకాదు. నిజానికి ఆఫ్రికాలో అందరి ప్రధానాశయాలకూ పాత్రిపదిక ఇదే. అంతకు ఒక సంవత్సరం మునుపు కాసబ్లాంకాలో సభ జరిగినప్పుడు పేర్నేరు దేశాలు తమ సర్వ సహాధికారాన్ని వదులుకునే పద్ధతిన రాజకీయ సమైక్యతను సాధించడం పట్ల శ్రద్ధ వహించడం జరిగింది. ఈ ప్రతిపాదనకు కొందరు తమ వ్యతిరేకతను బయటికే వెలిబుచ్చారు. మరికొందరు బయటికి పొక్కనివ్వలేదు. భేదాభిప్రాయాలకి మూలకందం అయింది అది. కాని దురదృష్టవశాత్తు ఈ విభేదాలు పూర్తిగా తొలగిపోలేదు ఇప్పుడు అడిస్ అబాబాలో విదేశాంగమంత్రులు అంతా కలిసి ఒకవిధమయిన రాజీమార్గాన్ని ఆలోచించవచ్చు అలా జరగడానికి ఆధారాలు కూడా వున్నాయి.

లాగోస్ సమావేశంలో రూపొందించిన ప్రణాళికను పురస్కరించుకునే శాశ్వతమైన పద్ధతిన అంతర్ ఆఫ్రికా దేశాల సంస్థ యేర్పాటయింది. ఆ ప్రణాళిక అనేక విధాల ఇంకా చెలామణి అవుతున్నది. విస్తీర్ణంలో కానీ జనాభాలోకానీ ఉన్న తారతమ్యాలతో నిమిత్తంలేకుండా ఆఫ్రికాలో దేశాలన్నిటికీ సమానమైన సర్వసహాధికారాలు ఉన్నట్టు ఈ ప్రణాళిక గుర్తిస్తుంది. అంతేకాదు "ఆసియాలో మనం పంచశీల సూత్రావళి" అని పేర్కొనే మోస్తరు ప్రకటనే ఒకటి ఈ ప్రణాళికలో కూడా ఇమిడి ఉంది.

అడిస్ అబాబా మహాసభ ప్రారంభానికి శకునాలు ఎంతో శుభసూచకంగానే ఉన్నాయి. ఈ సభలో పాల్గొనే ప్రతినిధులకి ఆతిథ్యం యిచ్చి సత్కరించిన ఇథియోపియా చక్రవర్తి హెయిలీ సెలాసి ఆఫ్రికా సమైక్యతా సాధన లక్ష్యానికి అంకితమయినవారు. యుగాండా, టాంగన్యీకాల మధ్య ఉమ్మడి, రక్షణవధకం రూపొందడంతో తూర్పుఆఫ్రికా దేశాల సమైక్యతా సాధన ప్రయత్నాలు మరింత ముందడుగు వేసినట్లయింది. కీన్యా స్వతంత్రమవగానే ఎటూవచ్చి కలిసి పోతుంది. అంతేకాదు. గినీ అధ్యక్షుడు శ్రీసెకూ తోరే ఇటీవలే సెనెగల్‌లో పర్యటించారు. ఆ సందర్భంలో కాసబ్లాంకా రాజ్యాలకీ మనోరిలియా వర్గపు దేశాలకీ మధ్య సమాధానం కుదుర్చడానికి కృషిచేశారు, దీనికితోడు గినీ ఫ్రాన్స్ దేశాల ప్రతినిధుల మధ్య పారిస్‌లో సంప్రదింపులు మొన్న మొదలయినాయి. ఆఫ్రికా సమైక్యతకు ఈసంప్రదింపులవల్ల కూడా కొంత దోహదం జరగవచ్చు. "అడిస్ అబాబాలో మా సోదరులను కలుసుకోడానికి వెళ్తున్నామూ అంటే సత్ఫలితాలను సాధించగలమన్న ఆశ మాకుపూర్తిగా కలుగుతున్నది" అని సమైక్య అరబ్ రిపబ్లికు అధ్యక్షుడు శ్రీ నాసర్ మొన్నీమధ్యనే బ్రిటిష్ టీవీలో అన్నారు. ఆఫ్రికా దేశాలన్నీ చక్కగా పరస్పరం సహకరించుకునే సుదినాన్ని ఊహాపథంలో చూడగలిగారన్న మాట ఆయన. ఈ స్వప్నమే కనక ఫలించినట్లయితే అతులనీయ అరబ్ ప్రపంచంతో కలిసి సుసంఘటితమైన సరికొత్త ఆఫ్రికా మహాశక్తి ఉద్భవించగలదన్న మాట. ఈ నూతన వ్యవస్థకుగల సంపద అపారం కనక నిర్మాణాత్మక ప్రయోజనాలను సాధించడానికి ఈ వ్యవస్థకు ఉండే శక్తి స్తోమతులు అపరిమితమయినవనే చెప్పవలసి వస్తుంది.

కాశ్మీర్ చర్చల ప్రతిష్టంభన నిరాశాజనకం

బ్రిటిష్ తాత్కాలిక ప్రధాని బట్లరు వ్యాఖ్య

లండన్, మే 17

ఇండియా-పాకిస్తాన్ కాశ్మీరుచర్చలలో ప్రతిష్టంభన నిరాశాజనకమైన పరిణామమని బ్రిటన్ తాత్కాలిక ప్రధాని ఆర్.ఎ.బట్లర్ నిన్న వ్యాఖ్యానించాడు. అయినా కాశ్మీరు సమస్యా పరిష్కారానికి కృషిమాత్రం సడలింపబడదని ఆశిస్తున్నానని ఆతడన్నాడు.

నిన్న పాకిస్తాన్ సౌత్ ఈస్ట్ ఏషియా ఒడంబడికలో పాల్గొంటూ "మేము ఉపన్యాసాలివ్వడలుచుకోలేదు," మేము సహాయపడగలమంతే. మేము చేయగలదేమైనా ఉంటే మీతరపున నిలువడానికేమీ వెనుకాడేది లేదు" అని అన్నాడు.

చైనా దురాక్రమణను గురించి ప్రస్తావించి బట్లర్ ఇండియాకు అమెరికా బ్రిటన్‌లు సహాయం అందజేశాయనీ ఇప్పుడా సహాయతా సమస్యను దీర్ఘకాలపాతిపదికపై ఆలోచిస్తున్నామనీ చైనా సమస్య అప్పటికిమాత్రమే ఉపద్రవంగా కనిపించిన తాత్కాలిక సమస్య అనిగానీ ఆ ప్రాంతానికి మాత్రమే పరిమితమైనదనిగానీ అనుకోడు పొరబాటనీ అన్నాడు.

బస్సు నదిలోపడ్డ కారణంగా 37మంది దారుణ మృతి

జకార్తా, మే 17

ప్రయాణీకులను తీసుకెళ్తున్నబస్సు ఒకటి రోడ్డుమీదినుంచి నదిలో పడ్డ కారణంగా అందులో ఉన్నవారితో 37 మంది మరణించారు. 5 గురికి గాయాలుతగిలినవి. ఈ దుస్సంఘటన జావా సమీపములోని ఒక పట్టణంలో సంభవించింది: ఈ ప్రమాదానికి గల కారణాలేమిటో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు ని వరాలేమీ తెలియరాలేదు.

రష్యాలోకూడా పాదయాత్ర

మాస్కో, మే 17

ఇదివరకు సైబీరియాలోని ఒక ఆరోగ్యశాఖా కార్యాలయంలో పనిచేసే రిటైరైన అలెక్జిపొలొకర్పొవ్ (వయస్సు65)యిప్పుడుసోవియట్ దేశములో పాదయాత్ర చేస్తున్నాడు. ఆయన మొత్తం 40,000 కిలోమీటర్ల దూరం నడవాలని అనుకూనా వేసుకున్నాడు.

ఆయన ఓమ్‌స్క్‌లో 1956 సెప్టెంబరు 16 న బయలుదేరి మూడేళ్ళ ఏడుమాసాలలో 19,394 కిలోమీటర్ల దూరం నడిచారు.

ఆయన రోజుకు 40 కిలోమీటర్లు నడుస్తున్నారు. ప్రతి 200 కిలోమీటర్ల దూరం నడిచాక ఒకసారి వైద్యపరీక్ష చేయించుకుంటున్నారు. ఆయన 1965 లో ఓమ్‌స్క్‌కు తిరిగిరావడంతో తన పాదయాత్రను ముగిస్తారు.

ఆంధ్రప్రదేశ్ స్టేట్ రోడ్ ట్రాన్స్‌పోర్టు కార్పొరేషన్

టెండర్ నోటీస్

దిగువ నుదాహరించిన పనికి పి. డబ్ల్యు. డి. హైవేస్, రైల్వేలు మరియు మున్సిపాలిటీలలో రిజిష్టరయివున్న కాంట్రాక్టర్లనుండి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ స్టేట్ రోడ్ ట్రాన్స్‌పోర్టు కార్పొరేషన్, ముషీరాబాద్, హైదరాబాద్‌చే 8-6-69 సా॥ 3-00 గం. వరకు అందునట్లు విడికవరులో సీల్డు టెండర్లు కోరబడుచున్నవి. అట్టి వాటిని అదే రోజు సా॥ 3-30 కు తెరువబడును.

క్రమ సంఖ్య	పని పేరు	టెండర్ షెడ్యూలు ఖరీదు	టెండర్ షెడ్యూలు ఇవ్వడం	టెండర్ షెడ్యూలు స్వీకరించడానికి ఆఖరు తేదీ	టెండర్ షెడ్యూలు తెరువబడు తేదీ
1.	సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ ముందు ప్రతిపాదించబడిన బస్ షెల్టర్ నిర్మాణం.	కె-2	రు. న.పై 5-10	రు. 541/-	18-5-69 నుండి 30-5-69

టెండర్ షెడ్యూలుకు రు. 5-10 నగదు లేక మణియార్డరు ద్వారా చెల్లించి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ తెలంగాణ ఎ.పి.ఎస్.ఆర్.టి.సి. ముషీరాబాద్, హైదరాబాద్ నుండి పనిరోజులలో ఉ॥ 10-00 నుండి సా॥ 3-00 గం. మధ్యన పొందవచ్చును.

కోరబడిన డిపాజిట్ పైకం లేకుండా వచ్చిన టెండర్లు నిరాకరించబడును. డిపాజిట్ పైకమును నగదు లేక ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (తెలంగాణ, పేర జ్యాంకు డ్రాఫ్టుద్వారా చెల్లించవలెను.

(ఎస్. జి. కె. మారర్)
ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (తెలంగాణ)

ఏర్‌మన్ రిక్రూట్‌మెంట్

ఇండియన్ ఏర్‌ఫోర్స్ వివిధ వృత్తులకు రిక్రూట్‌మెంట్ తెరువబడియున్నది. వయస్సు 17 నుండి 20 సం॥ (1968 జూన్ 1వ తేదికి 20 సం॥ నిండియుండకూడదు.)

విద్యాయోగ్యతలు: మెట్రిక్యులేషన్ లేక సమానమైనది (సాంకేతిక వృత్తులకు అభ్యర్థులు, సైన్సు, లెక్కలు చదివి యుండవలెను.)

శరీర దార్ఢ్యతలు: ఎత్తు : 5 అ. (కనీసం)
బరువు : 105 పౌన్లు (,,)
చెస్టు : 30" పూపిరి సీల్చినప్పుడు 32"
దృష్టి : వినబడుట, సాధారణ ఆరోగ్యము, మామూలు స్థాయికి వుండవలెను.

ఎన్నిక: ఏర్‌ఫోర్స్ రిక్రూటింగ్ ఆఫీసర్‌చే యివ్వబడిన ప్రత్యేక పరీక్షలు ప్యాసగుటనుబట్టి వుండును.

పై నిబంధనలన్నింటిని తృప్తిపరుచగల అభ్యర్థులు దిగువ నుదాహరించిన ప్రదేశములోనైన పేర్కొనబడిన సమయమునకు ఏర్‌ఫోర్స్ రిక్రూటింగ్ ఆఫీసర్ సమక్షంలో వ్యక్తిగతముగా హాజరు కావచ్చును.

నిర్ణీతమైన పరీక్షల పూర్తి చేయుటకు అభ్యర్థులు 3, 4 రోజులు హాజరు కావలసియుండును.

డాక్యుమెంటరీ ప్రూఫ్: అభ్యర్థులు ఇంటర్వ్యూ లేక ఎన్నిక సమయంలో దిగువ సర్టిఫికెట్లను ఒరిజినల్‌లో కలిగియుండవలెను.

(ఎ) హైస్కూలు/కాలేజి సర్టిఫికెట్ (మెట్రిక్/ఎస్.ఎస్.సి./ఎస్.ఎస్.ఎల్.సి) ఆమోదమునకు (1) విద్యాయోగ్యతలు (2) పుట్టిన తేది
(బి) మార్కుల పత్రం: హైస్కూల్ పరీక్ష ప్యాసయిన దానిలో ప్రతి సబ్జెక్టులో పొందిన మార్కుల వివరించుటకు.
(సి) రెజిస్ట్రేషన్ ఆఫీసర్ లేక గతంలో చదివిన విద్యాసంస్థయొక్క ప్రధానోపాధ్యాయుడు/ప్రిన్సిపాల్‌చే సంతకం చేయబడిన నడవడి సర్టిఫికెట్-(6 మాసములకంటె పూర్వం జారీచేయబడి వుండవలెను.)

మొదటిరోజు హాజరయినవారికి మాత్రమే ఎన్నిక పరీక్షలు యివ్వబడును. అభ్యర్థులు తమ స్వంత పెన్సిళ్లు తెచ్చుకోవలెను.

నాన్-మెట్రిక్యులేట్స్: 5 వ గ్రూపు వృత్తులకు మాత్రం అర్హులు కలిగినబట్టి నాన్-మెట్రిక్యులేట్ల ఎన్నిక వుండును.

వైద్యపరీక్ష: వైద్యపరీక్షకు ఏర్పాటు చేయబడిన తేది మరియు ప్రదేశంలో అభ్యర్థులు హాజరుకావలెను. ఎన్నిక సమయంలో పరీక్షముందు వృత్తి కేటాయింపు వుండును.

పరీక్షల ప్రదేశం:	సమయం:	తేది:
ఏర్‌ఫోర్స్ స్టేషన్, హైదరాబాద్	9-00 గం.	22-5-1969

DAI (114)/68

12 వ సంయుక్త వారం



దీపక్
హైదరాబాద్
ఆటలు: 2-30, 6-00, 9-30.

అంజలి
సికింద్రాబాద్
ఆటలు: 2-30, 6-15, 9-30.

12 వ మహత్తర సంయుక్త వారం

పుష్ప పిక్చర్స్ వారి :

తాజ్ మహల్ (ఈస్టుమన్ కలర్)

ప్రభాత్-హైదరాబాద్ అలంకార్-సికింద్రాబాద్

ఆటలు: 3-15, 6-30, 9-30 గం॥

మరియు: స్టేటు- వరంగల్ -విజయ రిలీజ్.

4 వ సంయుక్త వారం!

వాల్టా ప్రొడక్షన్స్ :

పరువు ప్రతిష్ఠ

కథ స్క్రీన్ ప్లే డైరెక్షన్ :

మాచాపురం అప్పారావు.

సంగీతం : పెండ్యాల నాగేశ్వరరావు.

సాగర్ హైదరాబాద్ ప్యారడైజ్ సికింద్రాబాద్

ప్రతిరోజు 3 ఆటలు : 2-30, 6-00, 9-30.

మరియు లక్ష్మీ- వరంగల్ ప్రభాత్- ఖమ్మంమెట్టు

—వాణి రిలీజ్.

8 వ సంయుక్త వారం

ప్రేక్షకులచే థియేటర్లు క్రిక్కిరిసిపోవుచున్నవి.

తెలుగులో ప్రథమంగా తీయబడిన పూర్తి గేవాకలర్ చిత్రం

లలితా శివజ్యోతి ఫిలిమ్స్:

లవకుశ

దర్శకత్వం: సి. పుల్లయ్య, సి. యస్. రావు — సంగీతం: ఘంటసాల

తా॥ ఎన్. టి. రామారావు, అంజలీదేవి, నాగయ్య, రేలంగి, రమణారెడ్డి, కన్నాంబ, సూర్యకాంతం, ఎస్. వరలక్ష్మి, గిరిజ.

బసంత్-హైదరాబాద్ నటరాజ్-సికింద్రాబాద్

ప్రతిరోజు 3 ఆటలు: 2-00, 6-00, 9-45.

మరియు రాజరాజేశ్వరి వరంగల్ మోహన్ నిజామాబాద్ సుందర్ ఖమ్మం

—ఫ్రమియా విడుదల

భరణీ పిక్చర్స్

చలన చిత్రోత్సవం

రాహత్ మహల్

ముషీరాబాదు, హైదరాబాదు

ఆటలు : 2-30, 6-00, 9-30.

అనేక ఆకర్షణీయ పాత్రలలో మీ అభిమాననటి "భానుమతి" ని చూచుటకు సదవకాశం.

నేడు, రేపు

బాటసారి

వరుడు కావాలి	20-5-63
చింతామణి	21-5-63
విప్రనారాయణ	22, 23-5-63

జాతీయ రక్షణ నిధికి మీ విరాళం మివ్వండి.

— నవయుగ.



మెసర్స్ కల్వసూర్యనారాయణ ఉస్మాన్‌గంజ్ అండ్ కమీషన్ ఏజంటు ఫోన్ నెం. 41412 (42262)

హైదరాబాద్, మే 17

(క్వింటల్ ధరలు)

క్వింటల్ అంటే 100 కిలోగ్రాములు.	
పాలకులు బియ్యం	52-00 53-50
గుజ్జులు	54-00 56-00
నెం 19 నెంబర్లు	50-00 56-00
దొడ్డు బియ్యం	47-00 51-50
బసంగి	49-00 51-00
నానకరాలు	52-00 56-00
బంగారు తీగెలు	64-00 66-00
గొట్టె బియ్యం	48-00 48-00
24 నెంబర్లు	61-00 62-00
ఎస్. కె. కె. బియ్యం	60-00 66-00
కొత్తసాంబర్లు	59-00 60-00
పాత సాంబర్లు	64-00 76-00
కుసుమ బియ్యం	59-00 60-00
పచ్చజొన్నలు	32-00 36-00
చప్పిజొన్నలు	29-00 34-00
తెల్ల జొన్నలు	42-00 48-00
పసుపు	145-00 148-00
కందులు పెదవి	60-00 62-00
కందులు చిన్నవి	56-00 57-00
మినుములు	68-00 70-00
సెనగలు	44-50 45-50
పెసలు	44-00 50-00
ఉలవలు	29-00 32-00
తెల్లం	75-00 87-00
మిరపకాయలు	180-00 280-00
చింతపండు	45-00 68-00
ఉల్లిగడ్డ	12-00 16-50
యెల్లి గడ్డ	60-00 85-00
తెల్ల నువ్వులు	90-00 108-00
ఆముదాలు	56-00 57-00
ధనియాలు	72-00 82-00
కుసుమలు	43-00 43-50
ఇలాతిపల్కు- పెద్దది	99-00 100-00
ఇలాతిపల్కు-సం॥ 18	
బన్సి గోధుమలు	58-00 67-00
శర్బతి గోధుమలు	50-00 57-00
కంది పప్పు పెద్దది	80-00 82-00
కంది పప్పు చిన్నది	75-00 00-00
సెనగ పప్పు	55-00 00-00
మినుప పప్పు	100-00 102-00
పెసరపప్పు	68-00 70-00
బ్యుకూనె 10 కిలో	18-15 18-50
కల్నిపిండి	26-00 00-00
అనుములు	34-00 00-00

గృహవాణి

అత్యుత్కృష్టసినీహాలు పేటలైన కడుపుండ గాధాచిత్రము

a జెమినీ పిక్చర్

ప్యాలెస్- హైదరాబాద్

ఆటలు: 3-30, 6-30, 9-30.

నిర్మాత: ఎస్. ఎస్. వాసన్

దర్శకత్వం: కిషోర్ సాహు

సంభాషణలు: పండిట్ ముకరమ్‌శర్మ

పాటలు: షకీల్ — సంగీతం: రవి

మరియు బొరంగాబాద్, జాల్నా, లాతూర్, గుల్బర్గా, నిజామాబాద్, వరంగల్, నాందేడ్. (BAHAR

రష్యానుంచి విద్యుచ్ఛక్తి యంత్రాల సప్లయ్

న్యూఢిల్లీ, మే 17

రష్యా ప్రభుత్వం సప్లయ్ చేసే విద్యుచ్ఛక్తి యంత్రాల పిడుదల బాధ్యతను పూర్తి చేయటాన్నిగాను కేంద్ర నీటి పారుదల మంత్రిత్వ శాఖ తాలూకు యిద్దరు నిపుణులు రష్యాకు వెళ్ళుతున్నారు.

సోవియట్ రష్యాతో చేసుకున్న అప్పు, వ్యాపార ఒప్పందాల క్రింద భారతదేశం ఆ దేశంనుంచి 2,074 మెగావాట్ల విద్యుచ్ఛక్తిని ఉత్పత్తి చేసే విద్యుచ్ఛక్తి ఉత్పాదన యంత్రాలను పరికరాలను పొందనున్నది. వీటిలో 1,754 మెగావాట్ల విద్యుచ్ఛక్తిని ఉత్పత్తి చేసేయంత్రాలుప్రస్తుత ప్రణాళికాకాలంతో విద్యుచ్ఛక్తి ఉత్పాదనకు ఉపక్రమించగలవు. మిగతావి 4 వ ప్రణాళిక మొదటి సంవత్సరం అంతానికి విద్యుచ్ఛక్తి ఉత్పత్తిని ఆరంభించగలవు. ఈ పరికరాలు అంతకీ కలిపి మొత్తం సుమారు రూ. 78 కోట్లు విదేశ మారకం ఖర్చు కాగలదు.

ఈ యంత్రాలను అనుకున్న దానికంటే ముందుగానే సప్లయ్ చేయటానికి రష్యా ప్రభుత్వం సమ్మతించింది.

నీటి పారుదల, విద్యుచ్ఛక్తి మంత్రిత్వ శాఖకు చెందిన ఈ యిద్దరు నిపుణులు సోవియట్ అధికారులతో నైవేలీ విద్యుచ్ఛక్తి ఉత్పత్తి కేంద్రం తాలూకు సవివరమైన ప్రాజెక్టు రిపోర్టును చర్చించగలరు. అంతేగాక వారు ఓబ్రా విద్యుచ్ఛక్తి ఉత్పత్తి కేంద్రాన్ని గురించిగూడా చర్చలు జరుపగలరు.

నైవేలీ విద్యుచ్ఛక్తి ఉత్పత్తి కేంద్రం నిర్మాణాన్ని పూర్తి చేసి, దానిలో విద్యుచ్ఛక్తి ఉత్పత్తిని ఆరంభించటానికి, ఉత్తర ప్రదేశ్‌లో ఓబ్రా విద్యుచ్ఛక్తి ఉత్పత్తి కేంద్రానికి సోవియట్ ప్రభుత్వం యంత్రాలను సప్లయ్ చేయనున్నది. ఒరిస్సాలోని హీరాకుడ్ హైడ్రో ఎలెక్ట్రిక్ పథకంతోసహా దేశంలో వేర్వేరు విద్యుచ్ఛక్తి పథకాలకు రష్యా సహాయం చేస్తున్నది.

జీవశాస్త్ర బోధనలో ఉపాధ్యాయుల శిక్షణ శిబిరం

మద్రాసులో ప్రారంభం

మద్రాసు, మే 17

శాస్త్రవిజ్ఞానం నిరవధికంగా పెరిగేది. శీఘ్రగతిన మారుతున్న నేటి ప్రపంచంలో దీనిపట్ల అనుసరిక దృక్పథం పర్యవసానంగా అనివార్యమవుతున్నది. అని డాక్టర్ క్లైడ్ పీటర్సన్ ఇక్కడ ఉద్ఘాటించారు.

వాషింగ్టన్ యూనివర్సిటీ (సెక్సెన్ రాష్ట్రం)లో మైక్రో బయాలజీ ప్రొఫెసర్ అయిన డాక్టర్ పీటర్సన్ బయాలజీ సేవి శిక్షణ శిబిరంలో పాల్గొనే నిమిత్తం న్యూఢిల్లీ నుంచి ఇక్కడికి వచ్చారు. అమెరికా అంతర్జాతీయ అభివృద్ధిసంస్థ (యు. ఎస్. ఏ. ఐ. డి.) యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్, విద్యా మంత్రిత్వ శాఖ, కొలంబియా యూనివర్సిటీ టీచర్స్ కాలేజీ ఉమ్మడిగా నిర్వహిస్తున్న ఈ శిబిరంలో జీవశాస్త్రంలో ఆధునిక బోధనా పద్ధతులలో 40 మంది ఉపాధ్యాయులకు శిక్షణ గరపబడుతుంది. ఈ 40 మందిలో దేశంలో వివిధ ప్రాంతాలనుంచి వచ్చినవారున్నారు.

మద్రాసు యూనివర్సిటీ సెంటినరీ భవనాలలో ఈ శిబిరానికి ప్రారంభోత్సవం జరిపిన శ్రీ కె. బాలసుబ్రహ్మణ్యం, ఎం. ఎల్. సి. అన్వేషణా దృష్టితో సైన్సును అభ్యసించాలి, అన్నారు. ఈ విషయంలో శాస్త్ర రంగంలో మార్గదర్శకంగా ఉన్న అమెరికా అనుభవాలు ఇండియాకు ప్రయోజనకారి కాగలవు అన్నారాయన.

ప్రొఫెసర్ పీటర్సన్ ప్రసంగిస్తూ అమెరికాలో జీవశాస్త్ర రహస్యాలను నిరంతరం అన్వేషిస్తున్నారు అన్నారు. అమెరికన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ బయోలాజికల్ సైన్సెస్ గొప్ప ప్రభావం అమెరికన్ స్కూళ్ళలో జీవశాస్త్ర బోధరంగంపై ఎంతగానో ఉన్నదిఅని ప్రొఫెసర్ పీటర్సన్ ఉద్ఘాటించారు.

ఈ శిక్షణ శిబిరానికి యు. ఎస్. ఏ. ఐ. డి. అమెరికా నుంచి పంపించిన అనేక బోధనా సాధనాలు, పుస్తకాలు, ఇతరసామగ్రి విరాళంగా ఇచ్చింది. ఇండియాలో సైన్స్ విషయాల బోధనలో శిక్షణ గరపటానికి తలపెట్టిన నాలుగు శిబిరాలలో ఇదొకటి.

— —

16—5—63 గురువారం

సాయంత్రము గం. 7-21 హైదరాబాదు బాలాజీ భవన్‌లో శ్రీ. టి. వాయగిరీవాచార్యులు కుమారు చి॥ రాజగోలాచార్యులకూ, శ్రీ వేదాల వెంకటాచార్యుల కుమార్తె భారతికిని

ప్రపంచారోగ్య సంస్థ 1964 బడ్జెటు ఆమోదం

జెనీవా, మే 17

ప్రపంచారోగ్య సంస్థ 1964 సంవత్సరం బడ్జెట్‌ను ప్రపంచారోగ్య మహాసభ నిన్న ఆమోదించింది. యీ బడ్జెట్ విలువ 34065000 డాలర్లు ఉంది.

1963 సంవత్సరం బడ్జెట్ కన్న యీ బడ్జెటు 1963000 డాలర్లు యెక్కువ. ఆగ్నేయాసియా- ప్రపంచారోగ్య సంస్థ మలేరియా నిర్మూలన పథకాలు విస్తృతి యీ అధిక వ్యయం ఉద్దేశించబడింది.

ఆంధ్ర పౌరాల్టు సంపాదకునిపై కేసు

హైదరాబాద్, మే 17

ఆంధ్ర పౌరాల్టు ఇంగ్లీషు వారపత్రిక సంపాదకుడు వైద్యుల రమణారావుపై నిజాం ఆర్థిక సలహాదారు డి. బి. తారాపూర్‌వాలా వేసిన పరువు నష్టం దావాను ఐదవనగరమేజిస్ట్రేట్ కోర్టునుండి ఆరవనగర మేజిస్ట్రేటు కోర్టుకు మార్చాలని అడిషనల్ సెషన్స్ జడ్జి గురుమూర్తిరావు నేడు ఉత్తర్వు చేశారు.

1962 లో భారతదేశంలో ఖనిజాల అధికోత్పత్తి

న్యూఢిల్లీ, మే 17

1962 వ సంవత్సరంలో భారతదేశం రూ. 18.80 లక్షలు విలువచేసే ఖనిజాలను ఉత్పత్తి చేసింది. దానికిముందు సంవత్సరంలో రూ. 16,620 లక్షలు విలువచేసే ఖనిజాలు మాత్రమే ఉత్పత్తి చేయబడినాయి.

ఆరేడు దేశంలో ఈ ఖనిజాల ఉత్పత్తి 12 శాతం పెరిగిందన్నమాట. దీనికి కారణం బొగ్గు, బంగారం, జిప్సం, సున్నపురాయి, ఉప్పు ఉత్పత్తి పెరగటమేను.

అన్నింటిలోకి బొగ్గు ఉత్పత్తి బాగా పెరిగింది. రూ. 13330 లక్షల విలువచేసే బొగ్గు ఉత్పత్తి చేయబడింది. 1962 లో భారతదేశం అంతటిలోను ఉత్పత్తి చేయబడిన ఖనిజాల విలువలో యిది 72 శాతం. ఆ సంవత్సరంలో రూ. 2720 లక్షలు విలువచేసే లోహ ఖనిజాలు ఉత్పత్తి అయ్యాయి. ఉత్పత్తి చేయబడిన ఖనిజాల విలువలో యిది 15 శాతం. ఇనుము సంబంధమైన ఖనిజాల విలువ 9 శాతం, ఇనుములేనట్టి ఖనిజాల విలువ 6 శాతం ఉంది.

రూ. 2520 లక్షలు విలువచేసే లోహ సంబంధంగాని ఖనిజాలు 1962 లో ఉత్పత్తి చేయబడినాయి. ఈ ఖనిజాల ఉత్పత్తిలో మొదటి దే అగ్రతాంబూలం. రూ. 7210 లక్షలు విలువచేసే ఖనిజాలు ఈ రాష్ట్రంలో ఉత్పత్తి చేయబడినాయి. 1962 లో మొత్తం దేశం అంతటిలోను ఉత్పత్తి చేయబడిన వాటిలో యిది 38-6 శాతం.

పశ్చిమ బెంగాల్‌కు ద్వితీయ స్థానం, మధ్యప్రదేశ్‌కు తృతీయ స్థానం లభించింది. ఈ క్రమంలో ఆంధ్రప్రదేశ్‌కు ఐదవ స్థానం లభించింది. (5.6 శాతం)

దేశభవిష్యత్తుకు హఫీజ్ మహ్మద్ ఇబ్రాహిం గెలుపు

అవశ్యకమని శ్రీమతి ఇందిరాగాంధి

హైదరాబాద్, మే 17

భారతదేశ రాజకీయ భవిష్యత్తుకు, ఆ తరగతి విదేశాంగ నిధానాలకు, ప్రజాస్వామ్యానికి హఫీజ్ మహ్మద్ ఇబ్రాహిం గెలుపు అత్యవసరమని అమోఘంగా గతరాత్రి ఒక ఎన్నికల ప్రచార సమావేశంలో ప్రసంగిస్తూ శ్రీమతి ఇందిరాగాంధి పేర్కొన్నారు.

ఆచార్య కృపలానీ గెలిచే జాతీయాన్నాళ్ళు ఏ ఆదర్శాలకోసం కృషి చేసిందో కాంగ్రెసు ఇన్నాళ్ళు ఏ విజయాలను సాధించిందో అవన్నీ తలక్రిందులు కావడమేనని కూడా శ్రీమతి ఇందిరాగాంధి పేర్కొన్నారు.

ప్రస్తుత పరిస్థితుల్లో కాంగ్రెసు లేకుండా దేశం నడువజాలదనీ కాగా కాంగ్రెసు విధానాల పూర్తి అనుసరణకు నిరంతరకృషి సాగాలనీ శ్రీమతి ఇందిరాగాంధి హెచ్చరించింది.

చైనా దురాక్రమణను పేర్కొని భారతదేశం పంచవర్ష ప్రణాళికల్లో నిమగ్నమై ఉన్న తరుణమదు చైనా వెన్నుపోటు పొడిచినట్లు మోసగించి దురాక్రమణ జరిపిందన్నారు.

భారతదేశ తటస్థ విధానమే మూడో ప్రపంచ యుద్ధాన్ని నిరోధించిందనీ సర్వనాశనం సంభవించకుండా కాపాడిందనీ శ్రీమతి ఇందిరాగాంధి అన్నారు. తటస్థ విధానం విజయవంతగా నిర్వహింపబడినందువల్లనే అటు రష్యా, ఇటు అమెరికా కూడా మనదేశానికి సహాయంచేసి నిలిచాయని శ్రీమతి ఇందిరాగాంధి పేర్కొన్నారు.

ఆచార్య కృపలానీ ఒక సమావేశంలో ప్రసంగిస్తూ తాను కాంగ్రెసు ఘోరపరాజయాన్ని బయట పెడతాననే భయంతో కాంగ్రెసువారు తనను వ్యతిరేకిస్తున్నారని పేర్కొన్నారు.

వివాహము కడు వైభవంగా జరిగింది. జవహర్ మనరోత్సవములోను, రాత్రి విరిగిన విందులోను, అనేక మంది పురప్రముఖులు, శ్రీ హయగ్రీవాచారి మిత్రులు రాజకీయ అనుయాయులు పాల్గొన్నారు.

పట్టణ సమాజాభివృద్ధి కార్యక్రమం అమలుజరిపే పద్ధతులు

నిపుణుల సంఘం పరిశీలన

న్యూఢిల్లీ, మే 17

కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ ఏర్పాటుచేసిన నిపుణుల సంఘం మున్సిపాలిటీ ప్రాంతాలలో పట్టణ సమాజాభివృద్ధి కార్యక్రమం అమలు జరిపే పద్ధతులను గురించి ఇప్పుడు పరిశీలన జరుపుతోంది. ఏడుగురు నిపుణులతో కూడిన ఈ సంఘానికి శ్రీ బల్వంత్‌రాయ్ మెహతా అధ్యక్షులు. ఈ సంఘం ఇతర దేశాలలో పట్టణ అభివృద్ధి వ్యవస్థ ఎలా ఉన్నది పరిశీలిస్తుంది. ఈ విషయమై అభిప్రాయాలు సేకరించే నిమిత్తం ఈ సంఘం వివిధ రాష్ట్రాలకు ప్రశ్నావళి జారీచేస్తున్నది.

ఈ సంఘం ప్రధానంగా పట్టణ, గ్రామ ప్రాంతాలను వేరుగా గుర్తించడానికి అర్హతలను నిర్ణయించి, పట్టణ స్థానిక సంస్థలు ఎలా ఉండాలో నిర్వచించవలసిఉంది. ఇంతేకాకుండా ఈ సంఘం అభివృద్ధి కృషి నిరాటంకంగా సాగడానికిగాను పట్టణ స్థానికసంస్థలు, పంచాయతీరాజ్ సంస్థల కృషిని సమన్వయపరచడానికి అనువైన పద్ధతులను నిర్ణయించవలసి ఉంది.

కేంద్ర సమాజాభివృద్ధి, పంచాయతీరాజ్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ, భారతదేశంలోని మున్సిపల్ కార్పొరేషన్ల ప్రతినిధుల మహాసభ ఇటువంటి సమన్వయ సహకారాలు అవసరమని అభిప్రాయపడ్డాయి. స్థానిక స్వపరిపాలనా కేంద్ర సంఘం, మరొక వంక కలకత్తాలో జరిగిన రాష్ట్రమంత్రుల సమావేశం చేసిన నిర్ణయాలను అనుగుణంగా ఈ విషయానికి సంబంధించిన అన్ని అంశాలను పరిశీలించే నిమిత్తం నిపుణుల సంఘాన్ని ఏర్పాటు చేయాలని నిర్ణయించడం జరిగింది.

గుండేవియాలో బ్రిటిష్ యు. ఎస్. దౌత్య ప్రతినిధుల భేటి

న్యూఢిల్లీ, మే 17

భారత రామన్ వెల్తు వ్యవహారాల కార్యదర్శి వై. డి. గుండేవియాతో అమెరికా రాయబారి గాల్‌బ్రెత్, బ్రిటిష్ హైకమిషనర్ సర్ పాల్ గోర్‌బూత్ నేడు వేర్వేరుగా చర్చలు జరిపారు.

నిన్న ఢిల్లీలో ముగిసిన ఇండియా పాకిస్తాన్ ఆరవతడవ సమావేశాలు గూర్చి వీరు గుండేవియాతో సంప్రదించి ఉంటారని తలచబడుతున్నది. గుండేవియ భారత ప్రతినిధిబృంద సభ్యులుగా ఇండియా-పాకిస్తాన్ సంప్రదింపులలో పాల్గొన్నారు.

భారతదేశంలో ఖనిజాల అధికోత్పత్తి

మెహరాన్‌లో భారత రాష్ట్రపతి కార్యక్రమం

మెహరాన్, మే 17

ఆధునిక ఇరాన్ నిర్మాత ప్రస్తుత ఇరాన్ రాజు తండ్రి అగు కీర్తిశేషులు రజాషా సమాధిపై భారత రాష్ట్రపతి రాధాకృష్ణన్ నేడుదయము పుష్పగుచ్ఛాన్ని ఉంచారు.

తర్వాత రాష్ట్రపతి ఇక్కడి భారతీయుల పాఠశాలను దర్శించి దానికి వెయ్యి పుస్తకాల బహూకరించారు. మెహరాన్‌లోని భారత రాయబార కార్యాలయ సిబ్బంది కుటుంబాలు రాష్ట్రపతిని ఆహ్వానించి పుష్పమాలాలంకృతముచేసి 5 వేల స్టెర్లింగ్‌లనిధిని అందచేశారు. రాష్ట్రపతి ఆ మొత్తాన్ని ఇరాన్‌లోని భారతీయుల సంక్షేమానికై వినియోగించవలసినదిగా ఇచ్చారు. ఇరాన్‌లో వెయ్యిమంది

[మొదటి పేజీ తరువాయి]

కామారెడ్డిలో సంజీయ్యకు స్వాగతం

అలసత్వం కూడదు.

అధికారం ఆగిదోయిందనుకొని ప్రజలు అలసత్వం వహించరాదని శ్రీ సంజీవయ్య హెచ్చరించారు.

బికనూర్, మాధవనగర్‌లలో

స్వాగతం

శ్రీ బాబూదారం సంజీవయ్యకు, బికనూర్‌లో, మాధవనగర్‌లో ఘన స్వాగతం ఇయ్యబడినది. వందలాది మంది హాజరై అభిమాన నాయకుల దర్శనం చేసుకొన్నారు.

వల్లభనగరులో

కామారెడ్డిలోని వల్లభనగరు వాసులు సంజీవయ్య ప్రభృతులకు స్వాగతమిచ్చారు. పురపాలకసంఘం ఉపాధ్యక్షుడు శ్రీ డి. బాలయ్య సంజీవయ్యకు సన్మానపత్రం సమర్పించారు కొందరు విజ్ఞాపనపత్రాలు సమర్పించుకొన్నారు. అంటరానితనము అనేది పుట్టుకలో రాలేదనీ, అది హృదయాలలోనే ఉందనీ అన్నారు. దేశాభివృద్ధికి అందరూ సమైక్యముగా, సంఘటితముగా కృషిచేయాలని, ఉద్బోధించారు.

భారతీయులున్నారు. వారు ఇరాన్ మిత్రులుగాఉంటూ భారతక్షేమ ప్రతిష్ఠల నిలుపాలని రాష్ట్రపతి సలహా ఇచ్చారు. భారతదేశంపై చైనా దాడివల్ల గొప్ప జాగృతికలిగి దేశ రక్షణ ఇనుమడించినదని తెలిపారు.

ప్రకటన

ఇదుమూలముగా అందరికి తెలియజేయునదేమనగా జేరూన్‌డబీర్‌పురలో నెం: 16-5-271 నుండి 274 వరకుగల 4 మట్టీలను రామ్‌ప్రసాద్ కుమారుడు జగదీశ్ ప్రసాద్ నుండి కొనుటకు నిశ్చయించుకొని బయానా యిచ్చియున్నాము.

కావున పై మట్టీలకు ఎవరికయిన పవిధమైన హక్కు, అభ్యంతరము ఆక్షేపణలు పుచ్చేయెడల అట్టి వాటిని 8 రోజులలోపు దిగువవారికి అందచేయవలెను. తరువాత పూర్తిపైకం చెల్లించి, రిజిష్టరీ చేయించుకోగలము తదుపరి ఎట్టి ఆక్షేపణలుచెల్లవు.

ఇట్లు

ఎర్రమళ్ళ రాధాకృష్ణ

ఇంటి నెం. 22-2-372,

జేరూన్‌పుర కోఠిటివిధి,

హైదరాబాద్- (ఆం. ప్ర.)

ది టెండరు నోటీసు

నెం. 2/63-64

జూన్ నెల 1963 నుండి మార్చి 1964 వరకు కృష్ణా జిల్లా యందలి యీ దిగువ పేర్కొనబడిన కేంద్రములకు పశువుల ఆహారపదార్థములు సప్లయిచేయుటకు జిల్లా వెటరినరీ ఆఫీసరు విజయవాడవారికే 5-6-1963 వ తేది సాయంత్రము 4-00 గంటల వరకు సీలువేసిన టెండర్లు కోరబడుచున్నవి.

టెండరు ఫారములు రెండుగల ఒక్కొక్కటి రు. 5-10 న. పై చూపున జనవరి పై వారినుండి పొందవచ్చును. సదరు టెండరుఫారములు సరియయినరీతి నెరవబడవు. వానిపైకు వాపసుచేయబడును. పూర్తి వివరములు జిల్లా వెటరినరీ ఆఫీసరు వద్ద నుండి పొందవచ్చును.

కేంద్రములు

(i) పశుల యూనిట్ — ముప్పాళ్ళ
(ii) జిల్లా కోళ్ళఫారం — ముప్పాళ్ళ
(iii) బాలల విస్తీర్ణ కేంద్రం — పైకేరూరు

(సం) ఐ. విజయరాజు

జిల్లా వెటరినరీ ఆఫీసరు.

విజయవాడ-2.

నేటి రాత్రి నేటి రాత్రి

మొదలు, చివరలు విడువకుండా తప్పక చూడండి

పత్రికలు, ప్రేక్షకులు ఏకగ్రీవంగా పొగడుచున్న చిత్రం

బి. ఆర్. ఫిలిమ్స్:

గుమ్‌రాహ్

నిర్మాత అండ్ దర్శకుడు: బి. ఆర్. చోప్రా — సంగీతం: రవి

సంభాషణలు: అర్జున్ — పుల్-ఇమాన్.

తా: అశోక్‌కుమార్, మాలాసిన్హా, సునిల్‌దత్, శశికళ, నానాపాల్సీకర్.

BR FILMS

నిర్మాతకు ఏక వెంటనే టికెట్లు బుక్ చేసుకోండి

దిల్‌షాద్ & అజంతా

హైదరాబాద్ సికింద్రాబాదు

నేడు, రేపు 4 ఆటలు: 12-15, 3-15, 6-30, 9-30.

సోమవారం నుండి ప్రతిరోజు 3 ఆటలు: 3-15, 6-30, 9-30.

ఉచిత ప్రవేశములు చెల్లవు.

మరియు గుల్జార్ — బొరంగాబాద్.

—మూవీస్ ప్రయివేట్ లిమిటెడ్ విడుదల.

నేటి రాత్రి

హవ్వా ఫిలిమ్స్

రుస్తుమ్ ఇ బాగ్‌దాద్

తా: భారతభూషణ్, చంద్రశేఖర్, విజయచౌధరి, షకీలాబాను, సంతోషి, భగవాన్:

దర్శకత్వం: బి. జె. పాటిల్

సంగీత : ఎస్. జన్న

ఒకే పర్యాయం :

రాయల్- హైదరాబాద్

నేడు, రేపు 4 ఆటలు: 12-30, 3-30, 6-30, 9-30.

మిసర్వా- సికింద్రాబాద్

నేడు, రేపు 3 ఆటలు: 3-30, 6-30, 9-30.

—ప్రకాష్ పిక్చర్స్ విడుదల.

Edited Printed Published by N. Naroth in Reddy M. A. fo the Golkonda Publications Ltd. at Golkonda rintingpress Hyderabad (A. P.)